నేటి దినపత్రిక
# సూర్య
శనివారం
6 జనవరి
2024
పేజీలు 8
పల్నాడు జిల్లా



అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి

## సంక్షేమ ఫలాలు

### జిల్లా కలెక్టర్ శివశంకర్

నరసరావుపేట మేజర్ న్యూస్

ఏ కారణం చేత నైనను అర్హత ఉండి నవరత్నాలు అందని వారిని గుర్తించి నగదు విడుదల చేశారు. శుక్రవారం తాడేపల్లి సీఎం క్యాంపు కార్యాలయం నుంచి రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నగదు విడుదల చేశారు. ఈ కార్యక్రమాన్ని నరసరావుపేట కలెక్టర్ కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్ శివ శంకర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మిగతా 3వ పేజీలో

## గురజాల తెరపై.. కేబుల్ రారాజు యెనుముల..!!



నేటి దిన పత్రిక సూర్య బ్యూరో, పల్నాడు జిల్లా

- సర్వేలో వెలుగులోకి వచ్చి వైనం
- పోటీ తత్వంలో ఎనుముల పేరు పరిశీలన
- నియోజకవర్గంలో ప్రతి గ్రామంలో అనుయాయులు
- సీటు కోసం విశ్వ ప్రయత్నాలు చేస్తున్న వైనం

పల్నాడు.. ఆధిపత్య రాజకీయాలు నెలవుగా ఉండే ప్రాతం.ఇక్కడి రాజకీయాలు కాక పుట్టిస్తూనే ఉంటాయనడంలో ఏ మాత్రం సందేహం లేదు. 11 వశాతాబ్దంలో రగిలిన పోరాట స్ఫూర్తి నేటికి సమసిపోలేదు. పల్నాటి యుద్ధంలో జరిగిన వ్యూహ ప్రతివ్యూహాలు ఇప్పటికి దర్శన మిస్తూనే ఉన్నాయి. ఆనాటి పోరాట స్ఫూర్తితో రాజకీయాలు చేస్తున్న నేటి తరం రాజకీయులలో కూడా అవే పంతాలు..పట్టింపులు కనిపిస్తున్నాయి. ఈనేపథ్యంలో ఆధిపత్య రాజకీయాలను శాసించే నేటి రాజకీయులలో ఇవే పంతాలు కనిపిస్తున్నాయి. ఇక్కడ ఏ ఎన్నికలైనా ఒకే విధంగా ఉంటాయి. స్థానిక ఎన్నికలైనా..

మిగతా 3వ పేజీలో











నర్సరావుపేట పార్లమెంట్ పై...

## కొనసాగుతోన్న అనిశ్చితి..!!

- సామాజిక కోణంలోనే ఎంపి, ఎమ్మెల్యే సీట్ల కూర్పు
- మొహమాటాలకు తావులేకుండా సిఎం నిర్ణయం
- పల్నాడు పార్లమెంట్ కు బిసీ వైపు మొగ్గు చూపుతోన్న అధిష్ఠానం
- 'లావు' ని గుంటూరు లేదా విజయవాడకు షిఫ్టు చేసే యోచన
- నర్సరావుపేట పార్లమెంట్‌కే పోటీ చేస్తానని స్పష్టం చేసిన 'లావు'
- అసెంబ్లీ సీట్లపై ఇంకారాని స్పష్టత
- సీటు ఇవ్వలేమని ఆశించే నేతలకు తేల్చి చెపున్న అధిష్ఠానం
- వారంలో పల్నాడు సీట్లు కొలిక్కి వచ్చే అవకాశం



నేటి దిన పత్రిక సూర్య బ్యూరో, పల్నాడు జిల్లా

వైసిపి అధినేత మఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి వ్యూహాత్మక నిర్ణయాలు స్వంత పార్టీ నేతలకే కాకుండా ప్రతిపక్ష టిడిపి నేతలకు సైతం అర్ధం కాక తలలు పట్టుకుంటున్నారు.వై నాట్ 175 లక్ష్యంగా వ్యూహాత్మక అడుగులు వేస్తోన్న జగన్ ప్రతి నియోజకవర్గంను సొంతం చేసుకునే లక్ష్యంలో భాగంగా నిర్ణయాలు తీసుకుంటున్నారు. నాలుగున్నర ఏళ్ళ పాలనలో ఎమ్మెల్యేలపై నియోజకవర్గాల వచ్చిన అసంతృప్తులను పరిగణలోకి తీసుకుని అభ్యర్ధులును మార్పుకు శ్రీకారం చుట్టారు. జంబ్లింగ్ విధానంలో సిటింగ్ ఎమ్మెల్యేలను మరో నియోజకవర్గాని వెళ్ళే విధంగా స్ధాన చలనం చేయాలని నిర్ణయించారు. ఇప్పటకే తొలి దశలో 11 మందికి స్ధాన చలనం చేశారు. అదే విధంగా మరో 29 స్థానాలను పై కూడ స్పష్టత నిచ్చారు. ఈనేపథ్యంలో పల్నాడు జిల్లాకు సంబంధించి అసెంబ్లీ సీట్లపై ఇంకా స్పష్టత ఇవ్వలేదు. అయితే నర్సరావుపేట పార్లమెంట్ టిక్కెట్ విషయంలో అధిష్టానంలో అనిశ్చితి కనిపిస్తోంది. ప్రస్తుత ఎంపి కృష్ణదేవరాయలుకు పార్లమెంట్ నియోజకవర్గంలోనే మంచి పేరు సాధించారు. నర్సరావుపేట నియోజకవర్గం ఆవిర్భావం నుంచి ఇప్పటి వరకు ఎంపిగా ప్రాతినిధ్యంల వహించిన అనేక మంది నేతలలో కృష్ణదేవరాయలు మంచి సాధించగలిగారు. తన స్వంత నిధులతో అనేక గ్రామాలలోని అనేక రహదారులను నిర్మించగలిగారు. రైతు పక్షపాతిగానే కాకుండా ఒక విద్యాసంస్థల అధినేతగా పార్లమెంట్ నియోజకవర్గంలోనే అనేక విద్యా సంస్థలను తీసుకురాగలిగారు. అదే విధంగా రహదారుల నిర్మానికి విశేషంగా కృషిచేసిన కృష్ణదేవరాయలు అంటే అటు ప్రతిపక్షాలకు ఇటు స్వపక్షీయులు మిగతా 3వ పేజీలో

## 'జగన్ వద్దు-పవన్ ముద్దు'




సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్ న్యూస్:
"జగన్ వద్దు-పవన్ ముద్దు" అంటున్న రాష్ట్ర ప్రజలు...."అంబటి వద్దు" అంటున్న సత్తెనపల్లి ప్రజలు... ఏ విచిత్రమైన పరిస్థితి సత్తెనపల్లి నియోజకవర్గం, రాజుపాలెం మండలం, బీరవల్లిపాయ గ్రామంలో చోటు చేసుకుంది. ఇక వివరాల్లోకి వెళితే... మంత్రి అంబటి రాంబాబు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సంక్రాంతి ముగ్గుల పోటీలో జనసేనపార్టీ గుర్తుతో సత్తెనపల్లి మహిళ ముగ్గు వేశారు. రాజుపాలెం మండలం, బీరవల్లిపాయ గ్రామానికి చెందిన చంద్రప్రియ అనే బాలిక ఈ ముగ్గు వేయడం జరిగింది. ఆ ముగ్గులను పరిశీలించిన జనసేనపార్టీ సత్తెనపల్లి నియోజకవర్గ సమన్వయకర్త బొర్రా వెంకట అప్పారావు, జిల్లా ప్రధాన కార్యదర్శి కొమ్మిశెట్టి వెంకట సాంబశివరావులు చంద్రప్రియని అభినందించారు.

## 'దుప్పట్ల పంపిణీ కార్యక్రమం అభినందనీయం'



వినుకొండ, మేజర్‌న్యూస్
స్థానిక నరసరావుపేట రోడ్డులోని విశ్రాంత ఉద్యోగుల సేవా సంఘం వారి ఆధ్వర్యంలో శుక్రవారం భవన ఆవరణలో పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. కీర్తిశేషులు గాంధ్ల మూలసుబ్బయ్య చెంచమ్మ ల జ్ఞాపకార్థంగా వారి కుమారుడు జి. నాగేంద్రుడు సామ్రాజ్యం ల సౌజన్యం లో నిర్వహించిన కార్యక్రమానికి భువనగిరి సుబ్రహ్మణ్యం అధ్యక్షతన నిర్వహించగా మాజీ శాసనసభ్యులు మక్కెన. మల్లికార్జునరావు ముఖ్యఅతిథిగా హాజరై వారి చేతుల మీదుగా దుప్పట్ల పంపిణీ ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా విశ్రాంత ఉద్యోగులు ఇటువంటి సేవా కార్యక్రమాలు చాలా చేస్తున్నారని, వారికి నా సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని తెలియజేస్తూ సంఘ సభ్యులను అభినందించారు. కార్యక్రమంలో అవ్వారు కోటేశ్వరరావు, కృష్ణమూర్తి వై. సుబ్బయ్య శర్మ, ఎం. వి. శర్మ, బి పి ఎస్ శంకర్రావు, రామాంజనేయులు, శేషయ్య, రాఘవయ్య, అల్లా బక్షు, వెంకటస్వామి, మస్తాను తదితరులు పాల్గొన్నారు.

## రాయపూడి ఫౌండేషన్ ద్వారా విద్యార్థులకు స్టడీ మెటీరియల్, మోడల్ పేపర్స్ పంపిణీ



పెదకూరపాడు, మేజర్‌న్యూస్
నియోజకవర్గ పరిధిలోని పెదకూరపాడు, లింగాపురం గ్రామాలలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 10వ తరగతి విద్యార్థులకు శుక్రవారం రాయపూడి ఫౌండేషన్ ద్వారా రాయపూడి సాంబశివరావు ఆధ్వర్యంలో ప్రముఖ ఆడిటర్ గద్దిపాటి సుధాకర్ చేతుల మీదుగా స్టడీ మెటీరియల్ ,మోడల్ పేపర్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాయపూడి సాంబశివరావు మాట్లాడుతూ పేద మధ్యతరగతి ప్రజలకు తమ వంతు సహాయం చేయాలనే లక్ష్యంతో రాయపూడి ఫౌండేషన్ స్థాపించామని తద్వారా పలువురికి సహాయం చేయడమే తమ ధ్యేయమని అందులో భాగమే ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు స్టడీ మెటీరియల్ మోడల్ పేపర్స్ ను అందిస్తున్నామని తెలిపారు. ఇక ముందు కూడా తమ సహాయ సహకారాలు కొనసాగిస్తామని తెలియజేశారు. అనంతరం ఆడిటర్ సుధాకర్ మాట్లాడుతూ రాయపూడి ఫౌండేషన్ పేద బడుగు బలహీన వర్గాలకు సహాయ సహకారాలు అందించడం అభినందనీయమని ఫౌండేషన్ సేవలను కొనియాడారు. విద్యార్థులు స్టడీ మెటీరియల్ ,మోడల్ పేపర్స్ ను సద్వినియోగపరుచుకొని ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణత పొందాలని ప్రేరణతో కూడిన సూచనలను చేశారు. రాయపూడి సంస్థ ద్వారా విద్యార్థులకు సహాయ సహకారాలు అందించడం ఎంతో ముదావహం అని ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ నిర్వాహకుడు రాయపూడి సాంబశివరావు ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# కష్టకాలంలో కొండంత ఆసరా వైఎస్ఆర్ పెన్షన్ కానుక

## ఎమ్మెల్యే నంబూరు శంకరరావు



పెదకూరపాడు, మేజర్ న్యూస్
ఎంతోమంది అభాగ్యులకు కష్టకాలంలో వైఎస్ఆర్ పెన్షన్ కానుక ఆసరాగా నిలిచిందని పెదకూరపాడు శాసనసభ్యులు నంబూరు శంకరరావు అన్నారు. అమరావతి మండలం ఉంగుటూరు గ్రామంలో రూ.3 వేలకు పెంచిన వైఎస్ఆర్ పెన్షన్ కానుకను లబ్దిదారులకు అందజేశారు. గ్రామంలో వీధివీధికీ వెళ్లి స్వయంగా లబ్దిదారులకు పెన్షన్ అందజేశారు. వారిని పలకరించి యోగక్షేమాలు తెలుసుకున్నారు. తమ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నంబూరు శంకరరావు మాట్లాడుతూ.. ఇచ్చిన హామీని నిలబెట్టుకొని మాట తప్పకుండా మడమ తిప్పకుండా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పెన్షన్లను రూ.3వేలకు పెంచారన్నారు. అందుకే ఇవాళ అవ్వాతాతల కళ్లల్లో ఆనందం కనిపిస్తోందన్నారు. గతంలో ఉంగుటూరులో కేవలం 304 మందికి పెన్షన్లు వచ్చేవన్నారు. టీడీపీ నాయకులు పార్టీలు చూసి పెన్షన్లు అందజేశారని మండిపడ్డారు. కానీ తమ ప్రభుత్వం హయాంలో గ్రామంలో 421 మందికి రూ.12.69 లక్షలు పెన్షన్ కానుక అందజేస్తున్నామన్నారు. ఇవే కాకుండా గ్రామంలో సచివాలయం,రైతుభరోసా కేంద్రం హెల్త్ సెంటర్ల నిర్మాణం చేపట్టామన్నారు. రోడ్లు బాగు చేశామన్నారు. గతంలో ఎప్పుడైనా ఇంత అభివృద్ధి జరిగిందా అని ప్రశ్నించారు. ప్రజలు కూడా తమకు మంచి చేసే వాళ్లను ఎన్నుకోవాలని సూచించారు. జగనన్న ప్రభుత్వంలో తాము మంచి చేశామని భావిస్తేనే ప్రజలు తమకు ఓట్లు వేయాలని సూచించారు.

# గ్రామంలో ప్రత్యేకాధికారి పరిశీలన



నూజెండ్ల మేజర్ న్యూస్
మండలంలో గడపగడపకు మన ప్రభుత్వం నిధులతో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు త్వరితగతిన పూర్తి చేయాలని మండల ప్రత్యేక అధికారి బోయపాటి రవిబాబు అన్నారు. మండల కేంద్రమైన నూజెండ్ల గ్రామంలో పారిశుద్ధ్య పనులు, స్థానిక అంగన్వాడీ కేంద్రాలు, విలేజ్ క్లినిక్, జగనన్న కాలనీలో ఇళ్ళ నిర్మాణం, యస్ డబ్ల్యు పి సి షెడ్, సైడ్ కాలువల నిర్మాణాలను శుక్రవారం ఆయన పరిశీలించారు. అనంతరం గ్రామ సచివాలయంలో అధికారుల తో సమావేశం నిర్వహించారు. గ్రామ పరిధిలోని పోలింగ్ బూతులకు వెళ్లలేని వాళ్ళను గుర్తించి, ఓటర్ లిస్ట్ లో నమోదు చేయాలని సిబ్బందికి ఆదేశించారు. గ్రామంలో జరుగుతున్న ఆడుదాం ఆంధ్రా కార్యక్రమం పై ఆరా తీశారు.గ్రామోదయం కార్యక్రమంలో భాగంగా గ్రామంలో పారిశుద్ధ్య కార్మికులతో కలిసి కాఫీ త్రాగి, వారిని సత్కరించారు.అనంతరం గ్రామంలో రక్తంలో హీమోగ్లోబిన్ శాతం 12 గ్రా/డీయల్ కన్నా తక్కువగా ఉన్న బాలికల గృహాలను సందర్శించి, ఆయా బాలికలకు మరియు తల్లిదండ్రులకు ఐరన్ ఎక్కువగా లభించే ఆహార పదార్థాలు గురించి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వీర్ల వెంకటస్వామి, ఏఈవో యల్. ఎలీషా , పంచాయతీ కార్యదర్శి చిట్టి బాబు, అంగన్వాడీ సెంటర్ సూపర్వైజర్ ఇన్నాసమ్మ, ఉపాధ్యాయులు, సచివాలయ సిబ్బంది, ఆశాకార్య కర్తలు, వాలంటీర్ల, తదితరులు పాల్గొన్నారు.

# భక్తజన బృందం ఆధ్వర్యంలో అయోధ్య శ్రీరాములు వారి శోభాయాత్ర కార్యక్రమం



కారంపూడి, మేజర్ న్యూస్
పల్నాడు జిల్లా కారంపూడి మండలంలోని చింతపల్లి గ్రామం నందు జనార్ధన స్వామి దేవాలయము నుండి అర్చకులు మారేపల్లి జగదీష్ పూజా కార్యక్రమం తో ప్రారంభించి శ్రీరాములవారి శోభాయాత్ర కార్యక్రమం నిర్వహించడం జరిగినది అయోధ్యలో ఈనెల 22న జరిగే శ్రీరాముల వారి ప్రతిష్ట సందర్భంగా అయోధ్య నుండి వచ్చిన అక్షితలు, పాంప్లెట్లు శ్రీరాములు వారి చిత్రపటంతో చింతపల్లి గ్రామంలో వాడ వాడల అన్ని దేవాలయాల లో కొబ్బరికాయలు కొట్టి శ్రీరాముల వారి చిత్రపటాన్ని మహిళా భక్తులు భక్తజనులు వయసుతో సంబంధం లేకుండా చిన్న పెద్ద అందరూ జైశ్రీరామ్ జై జై శ్రీరామ్ అనే నినాదముతో మంగళ వాయిద్యాలతో కోలాట ప్రదర్శనలతో శ్రీరాములు వారి చిత్రపటాన్ని ఎంతో శోభాయమానంగా ఊరేగింపు కార్యక్రమం నిర్వహించడం జరిగిన ది. ఈ కార్యక్రమంలో ప్రతి ఇంటి నుండి మహిళలు చిత్రపటం ముందు వారు పోసి కొబ్బరికాయలు కొట్టి ఎంతో భక్తి భావనతో జై శ్రీరామ అనే ముక్తకంఠంతో చింతపల్లి గ్రామం మొత్తం కూడా అధిక సంఖ్యలో పాల్గొని ఈ శోభాయాత్ర కార్యక్రమాన్ని దిగ్విజయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆత్మకూరి సాంబశివరావు, ఉన్నం లక్ష్మయ్య, పంగులూరు సత్యనారాయణ, రాచకొండ నరసింహారావు, ఉన్నం భద్రయ్య, ఆత్మకూరి సాయిరాం మరియు మహిళా భక్తులు చింతపల్లి గ్రామ భక్తజన బృందం గురజాల కండ ఆర్ఎస్ఎస్ నాయకులు అనంత నరసింహారావు, గురజాల ప్రచార ప్రముఖ బొద్దపాటి శివప్రసాద్ కారంపూడి విశ్వ హిందూ పరిషత్ అధ్యక్షులు చిట్టిప్రోలు నరసింహారావు విశ్వహిందూ పరిషత్ సభ్యులు భవిరిశెట్టి రామారావు, గుండా వెంకట ఉమామహే శ్వరరావు, గుండా నరసింహారావు తదితరులు పాల్గొన్నారు ఈ కార్యక్రమం పాల్గొన్న భక్తులందరికీ తీర్థప్రసాదాలు కూడా అందించడం జరిగినది.

# సామాజిక ఆరోగ్య కేంద్రం లో బంగారు తల్లి పథకం ప్రారంభం



పెదకూరపాడు, మేజర్ న్యూస్
పల్నాడు జిల్లా కలెక్టర్ లోతోటి శివ శంకర్ ఆదేశాల మేరకు బంగారు తల్లి పథకాన్ని సామాజిక ఆరోగ్య కేంద్ర హాస్పటల్ సూపర్నెంట్ జి. రవి వర్మ శుక్రవారం ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా సూపర్నెంట్ రవివర్మ మాట్లాడుతూ ఈ పథకం యొక్క ముఖ్య ఉద్దేశం ఆడపిల్లలు ఏమాత్రం తక్కువ కాదని అదేవిధంగా ప్రతి మంగళవారం బంగారు తల్లి పథకాన్ని నిర్వహిస్తామని వారంలో పుట్టిన ఆడపిల్లలందరూ తల్లిదండ్రుల తో ఫోటో తీసి ఫ్రేమ్ ని తల్లిదండ్రులకి అందజేయడం జరుగుతుందని, అందరి సమక్షంలో కేక్ కట్ చేసి ఒక పండగ వాతావరణం సృష్టించడం ఈ పథకం యొక్క ముఖ్య ఉద్దేశమని తీసిన ఫోటో ఫ్రేమ్స్ ను తల్లి బిడ్డ ఎక్స్ ప్రెస్ ద్వారా వారి సొంత ఊరికి చేర్చి అక్కడ ఉన్న గ్రామ పెద్దల చేత ఆ ఫోటో ఫ్రేమ్ ని తల్లిదండ్రులకు అందజేయడం జరుగుతుందని ఆ ఫోటోలో పుట్టిన సమయం తేదీ అదే విధంగా తల్లిదండ్రులు ప్రసవం చేసిన డాక్టర్లు ఉంటారని తెలియజేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ లోతేటి శివశంకర్ ఎన్నో వినోత్న సేవా కార్యక్రమాలు చేపట్టారని అందులోనూ ముఖ్యమైనది బంగారు తల్లి పథకం గా వర్ణించారు. సామాజిక ఆరోగ్య కేంద్రంలో బంగారు తల్లి పథకం ప్రారంభించడం ఎంతో ఆనందకరంగా ఉందని అన్నారు.అమ్మాయిలు పుడతారని పుట్టినప్పటికీ ఆడ, మగ తేడా లేకుండా చూడాలని ఈ కార్యక్రమం రూపొందించామని అదేవిధంగా ఈరోజు ప్రసవం చేసే డాక్టర్లు కూడా గైనకాలజిస్టే అని స్త్రీ యొక్క ప్రాముఖ్యత సొసైటీలో ఎంతో ఉందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ రమేష్, శ్యామ్, హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గురజాల తెరపై.. కేబుల్ రారాజు 'యెనుముల'..!!

(మొదటి పేజీ తరువాయి)

సార్వత్రిక ఎన్నికలైనా ఒకే విధంగా ఉంటాయి. అలాంటి నేపథ్యం ఉన్న పల్నాడు 2024 సార్వత్రిక ఎన్నికలకు సిద్దమైంది.అధికార ప్రతిపక్షాలకు ప్రతిష్టాత్మకంగా భావించే ఈ ఎన్నికలు గెలుపే లక్ష్యంగా వ్యూహాలు పన్నుతున్నాయి. ఇందులో భాగంగా గెలిచే అభ్యర్ధులను రంగంలోకి దించాలనుకుంటున్న నేపథ్యంలో గెలుపుగుర్రాలను రంగంలోకి దాంచాలన్న క్రమంలో గురజాల నియోజకవర్గం తెరపై కేబుల్ రంగంలో పల్నాడు రారాజుగా ఉన్న గురజాల నగర పంచాయితీ జంగమహేశ్వరపురంకు చెందిన వైసిపి నేత, ఈ పార్టీ రాష్ట్ర అధనపు కార్యదర్శి యెనుముల మురళీధరరెడ్డి పేరు తెరమీదకు వచ్చింది. వైసిపి ఆవిర్భావం నుంచి విశిష్ట సేవలు అందించిన మురళీధరరెడ్డి గురజాల నియోజకవర్గంలో ప్రతి గ్రామంలో తనకంటూ అనుచర గణం ఉంది.2012లో గురజాల నియోజకవర్గంలో వైఎస్ జగన్మోహనరెడ్డి పర్యటన సందర్భంలో వైసిపికి ఎనుముల చేస్తున్న సేవలపై సంతృప్తి వ్యక్తం చేయటం తెలిసిందే.ఇదిలావుండగా, 2019లో ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి గెలుపులో కీలక భూమిక పోషించిన మురళీధరరెడ్డి అప్పటి తెలుగుదేశం హయాంలో అనేక ఆటు పోట్లు ఎదుర్కొన్నారు. ఇదిలా వుండగా, గతంలో కొందరు కేబుల్‌ను ఆక్రమించు కోవాలని చూసిన నేపథ్యంలో కేబుల్ ఆపరేటర్లకు అండగా నిలిచారు.ఇదిలావుండగా, స్థానిక సంస్థల ఎన్నికలలోను అనేక సర్పంచులు, ఎంపిటీసీలను గురజాల మండలంలో ఏకగ్రీవం చేయగలిగారు.తొలి సారి మున్సిపాలిటీగామారిన గురజాల మున్సిఫల్ ఎన్నికలలో అధిక శాతం కౌన్సిలర్లను గెలిపించి వైసిపి సత్తాను చాటారు. ప్రతి కార్యక్రమంలోను పాల్గొంటూ వైసిపి జెండాను రెపరెపలాడిస్తుఎన్నారు. ఈనేపథ్యంలో 2024 ఎన్నికలకు సంబంధించి అధిష్టానం, ఇతర సర్వేలలో యెనుముల పేరు కూడా పరిగణలోకి తీసుకుంఉన్న నేపథ్యంలో ఆయకు కూడా మంచి ర్యాంకు వచ్చిందని ఆయన అనునూయులు పేర్కొంటున్నారు.ఈ క్రమంలో వైసిపి అధిష్టానం సిటింగ్ ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి, ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి పేర్ల తో పాటుగా, 'రెడ్డి' సామాజిక వర్గంలో ఎనుముల మురలీధరరెడ్డి పేరు ను సైతం పరిశీలించినట్లుగా తెలుస్తోంది. కాగా, అనేక సామాజిక వర్గఆలలోమంచి పేరు సాధించుకున్న మురళీధరరెడ్డి పేరును కూడా పరిగణలోకి తీసుకుంటున్నట్లు గాసమాచారం అందులోన్న నేపథ్యంలో ఆయన గాడ్‌పాదర్‌తో సీటుపై ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం అందుతోంది.

## అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు

(మొదటి పేజీ తరువాయి)

పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ లబ్దిదారులతో మాట్లాడుతూ ఎవరి ఎవరికీ ఏ ఏ పథకం ద్వారా లబ్ది చేకూరిందనే వివరాలు సేకరించారు. ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

**పల్నాడు జిల్లాలో..**

జిల్లాలో 2785 మంది లబ్దిదారులకు రూ.4,18,49,318 రూపాయల భారీ చెక్కును అందచేసారు. అందులో ఈ.బి.సి నేస్తం పథకం కింద 346 మంది లబ్దిదారులకు రూ.51,90,000లు, జగనన్న అమ్మవోడి పథకం కింద 1666 మంది లబ్దిదారులకు రూ. 2,35,89,318లు, జగన్న చేదోడు కార్యక్రమం కింద 539 మంది లబ్ది దారులకు రూ.59,90,000 లు, కళ్యాణమస్తు/షాదీ తోఫా కార్యక్రం మిన్డియా 64 మంది లబ్ది దారులకు రూ. 54,85,000 లు, కాపునేస్తం పథకం కింద 85 మంది లబ్ది దారులకు రూ.12,75,000 నేతన్న నేస్తం పథకం క్రింద 5మంది లబ్ది దారులకు రూ.1,20, 000లు అదేవిధంగా వాహన మిత్ర పథకం మింద 80 మంది లబ్దిదారులకు రూ.8,00,000లు లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేసినట్లు తెలిపారు. మెత్తం 2785 మంది లబ్దిదారులకు 4,18,49,318 రూపాయలు జమచేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమములో జిల్లా రెవిన్యూ అధికారి వినాయకం, డి.ఆర్.డి.ఎ పి.డి బాలూ నాయక్, వివిధ శాఖల అధికారులు, లబ్ది దారులు పాల్గొన్నారు.

## షర్మిల రాకతో కాంగ్రెస్ పార్టీ బలోపేతం: రామచంద్రారెడ్డి



**మాచర్ల టౌన్, మేజర్ న్యూస్ :** మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి కుమార్తె వైఎస్ షర్మిల కాంగ్రెస్ పార్టీలో చేరికతో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం అవుతుందని మాచర్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ డాక్టర్ యరమల రామచంద్రారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2024 లో జరగబోయే ఎన్నికలలో ఫలితాలను తారుమారు చేసే స్థాయిలో కాంగ్రెస్ పార్టీ ఉంటుందని, రాబోయే రోజుల్లో అధికార వైసిపి నుండి భారీ వలసలు కాంగ్రెస్ పార్టీలోకి ఉండే అవకాశం స్పష్టంగా కనబడుతుందని, నియోజకవర్గంలో ఇప్పటికే చాలామంది మాజీ ఎంపీటీసీ, జడ్పీటీసీలు, కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీతో టచ్‌లో ఉన్నారని రామచంద్రారెడ్డి తెలిపారు. జగన్మోహన్ రెడ్డి వైసీపీ పాలనకు ఎక్స్పైరీ డేట్ వచ్చేసిందని, ఏప్రిల్ లో అది పూర్తి అవ్వడం ఖాయమని, ఇది తెలుసుకున్న వైసిపి నాయకులు భారీ వలసలకు సమాయత్తమవుతున్నారన్నారు. రాబోయే ఎన్నికలలో రాష్ట్రంలో, కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం హస్త గతం చేసుకునే స్థాయిలో ఉంటుందని రామచంద్రారెడ్డి తెలిపారు. షేక్ బాబు, వంగపాటి నాగరాజు, నజీర్ పాల్గొన్నారు.

# చంద్రబాబు కాలం స్వర్ణ యుగం : డాక్టర్ చదలవాడ



**నరసరావుపేట మేజర్ న్యూస్ :** చంద్రబాబు నాయుడు హయాంలో చదవాలనే ఆసక్తి ఉండి ఆర్థిక ఇబ్బందులు ఉన్న పేద విద్యార్థులకు ఎన్టీఆర్ విద్యోన్నతి ద్వారా ఆర్థిక భరోసా అందించేవారని డాక్టర్ చదలవాడ అరవిందబాబు అన్నారు. శుక్రవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు పాలన కాలం పేద విద్యార్థులకు స్వర్ణ యుగముగా ఉండేదన్నారు. పేద విద్యార్థుల ఐఏఎస్, గ్రూప్ కాంపిటేటివ్ పరీక్షలకు ఎన్టీఆర్ విద్యోన్నతి ద్వారా అన్ని వసతులు కల్పించే వారన్నారు. ఎన్టీఆర్ విద్యోన్నతి ద్వారా కోచింగ్ లు తీసుకున్న చాలా మంది విద్యార్థులు ఈరోజు ప్రభుత్వ ఉద్యోగులుగా స్థిరపడ్డారని గుర్తు చేశారు.రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమీపిస్తున్న వేళ నోటిఫికేషన్ విడుదల చేసి పేద విద్యార్థులకు ఎటువంటి భరోసా కల్పించేలా చర్యలు తీసుకోలేదన్నారు.చదువుకోవాలనే ఆసక్తి ఉండి ఆర్థిక సమస్యల్లో ఉన్న పేద విద్యార్థులను దృష్టిలో పెట్టుకొని నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-ఛార్జ్ డాక్టర్ చదలవాడ అరవింద బాబు అభ్యర్థన మేరకు పల్నాడు జిల్లాలో ఎన్టీఆర్ విద్యోన్నతి ప్లస్,వెంకటపతి విద్యోన్నతి కార్యక్రమాన్ని తీసుకురావడం జరిగిందన్నారు.గతంలో 100 మంది పేద విద్యార్థులకు ఉచిత ఆన్లైన్ కోచింగ్ ఇచ్చేవారమని ఇప్పుడు ఎంత మంది అభ్యర్థులు వచ్చిన ఉచిత కోచింగ్ అందించడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు.ఆన్లైన్ క్లాసులు వినుకొండ నుంచి టెలికాస్ట్ అవుతాయని తెలిపారు.పల్నాడు ప్రాంతం నుండి గ్రూప్ ఎగ్జామ్ కు ఎక్కువమంది ఎన్నిక కావడమే ముఖ్య ఉద్దేశమన్నారు. డాక్టర్ అరవింద బాబు ఆహ్వానం మేరకే నరసరావుపేట పట్టణంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, జిల్లా కలెక్టర్ కూడా ఈ కార్యక్రమానికి విస్తృత స్థాయి ప్రచారం కల్పించారని డాక్టర్ పేరా లక్ష్మయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో అరవింద బాబు మాట్లాడుతూ వెంకటపతి మెమోరియల్ ట్రస్ట్ తరుపున డాక్టర్ పేరా లక్ష్మయ్య పల్నాడు ప్రాంత విద్యార్థులకు ఫ్రీ కోచింగ్ విధానం తీసుకరావడం అభినందనీ యమన్నారు. డాక్టర్ పేరా లక్ష్మయ్య ఐఏఎస్ కోచింగ్ సెంటర్ దేశంలోనే పేరుగాం చిందని కొనియాడారు.డాక్టర్ లక్ష్మయ్య ఈ ప్రాంతం వారుకావడం మన ప్రాంత వాసులకు గర్వకారణమన్నారు. మా అభ్యర్థన మేరకు డాక్టర్ లక్ష్మయ్య రెండు లక్షల ఖర్చు అయ్యే గ్రూప్ వన్ గ్రూప్ టు ఫ్రీ కోచింగ్ ఇవ్వడానికి ముందుకు రావడం అభినందనీయమన్నారు.పల్నాడు పరిధిలోని విద్యార్థులు కార్యక్రమంలో ఎన్రోల్ చేసుకుని ఉద్యోగాలు సాధించాలని అరవింద బాబు నిరుద్యోగులకు సూచించారు. ఇంజనీరింగ్ చదివిన విద్యార్థులు,డిగ్రీ చదివిన విద్యార్థులు కార్యక్రమంలో ఎన్రోల్ చేయించుకోవడానికి ఆసక్తి చూపుతున్నారని అరవింద బాబు తెలిపారు.ఈ సమావేశంలో టీడీపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# కార్మికుల సమస్యలు పరిష్కరించటంతో ప్రభుత్వం విఫలం




**చిలకలూరిపేట మేజర్ న్యూస్ :** మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించటంలో ప్రభుత్వం విఫలం కావడంతోనే తప్పని సరిగా సమ్మెకు వెళ్లాల్సి వచ్చిందని సీపీఐ ఏరియా కార్యదర్శి నాగబైరు రామసుబ్బాయమ్మ చెప్పారు. శుక్రవారం మూడో మున్సిపల్ కార్మికుల సమ్మె కొనసాగింది. సీపీఐ కార్యాలయంలో సమావేశమైన కార్మికులు భవిష్యత్తు కార్యచరణ సిద్ధం చేసుకున్నారు. అనంతరం కార్యాలయం వద్ద నుంచి పట్టణంలోని పురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు. ప్రభుత్వం దిగొచ్చి తమ డిమాండ్లు పరిష్కరించేంత వరకూ పోరాటం సాగిస్తామని మున్సిపల్ కార్మికులు తేల్చి చెప్పారు. ఈ సందర్భంగా నాగబైరు రామ సుబ్బాయమ్మ మాట్లాడుతూ కార్మికులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్,ఫెన్షన సౌకర్యం కల్పించాలని, ఇంజనీరింగ్ కార్మికులకు హెల్త్, రిస్క్ అలవెన్సులు చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించి కార్మికుల సమస్యలు పరిష్కరించపోతే రానున్న రోజుల్లో సమ్మె మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ అనుబంధ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు కోమరగిరి చెంచయ్య, కార్యదర్శి యోగయ్య, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు తాళ్లూరి బాబురావు, ఏఐటీయూసీ ఏరియా అధ్యక్ష, కార్యదర్శులు పేలూరి రామారావు, దాసరి వరహాలు, ఏపీ మహిళా సమాఖ్య ఏరియా కార్యదర్శి చెరుకుపల్లి నిర్మల, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు ఆవుల పోతురాజు, పెద్ద నాగేశ్వరరావు, పి అక్కులయ్య, జయరామ్, బాలస్వామి, సురేష్, అంజయ్య, వై నారాయణ, మార్తమ్మ,లక్ష్మి, అంకమ్మ,తిరుపతయ్య, శివయ్య తదితరులు పాల్గొన్నారు.

# నర్సరావుపేట పార్లమెంట్ పై.. కొనసాగుతోన్న అనిశ్చితి..!!

(మొదటి పేజీ తరువాయి)

మంచి అభిప్రాయం ఉంది. అలాంటి నేతను ఇక్కడ కాకుండా ఇతర నియోజకవర్గంకు వెళ్ళమంటు న్నారంటే అధిష్టానం దృష్టిలో ఏముందో నన్న సందేహం కలుగుతుంది. అయితే గుంటూరు పట్టణంలో రెడ్డి సామాజిక వర్గంకు చెందిన ఒక ప్రముఖ డాక్టర్ కు ఎంపి పోటీచేయించే యోచన ఉన్నట్లు తెలుస్తోంది.అదే విధంగా మరో కోణంలో కూడా వైసిపి అధిష్టానం యోచిస్తుంది.బిసి సామాజిక వర్గంకు చెందిన నేతలను ఎంపిగా బరిలోకి దించాలన్న భావనలో అధిష్టానం ఉంది. అయితే పార్లమెంట్ పరిధిలో ఉన్న ఓటర్లు, సామాజిక వర్గంను పరిశీలిస్తే ఇక్కడ కమ్మ, రెడ్డి వర్గాలకు మాత్రమే తట్టుకునే అవకాశం ఉందనిరాజకీయ విశ్లేషకులు అభిత్రాయ పడుతున్నారు. ఇదిలావుండగా, పల్నాడు పరిధిలో ఉన్న ఏడు నియోజకవర్గాల పరిస్థిని పరిశీలిస్తే వాటిపై ఇంకా స్పష్టత ఇచ్చేటట్లు కనిపించడంలేదు.ఇప్పటికే, చిలకలూరిపేటకు కాపు వర్గానికి చెందిన మల్లెల రాజేష్ నాయుడుకు ఇన్‌చార్జి బాధ్యతలు అప్పజెప్పిన నేపథ్యంలో అక్కడ సిటింగ్ ఎమ్మెల్యే, మంత్రి విడదల రజినిని గుంటూరు 2కు పంపించిన విషయం విధితమే. ముఖ్యంగా ఉమ్మడి గుంటూరు జిల్లాలో రాజకీయ చైతన్యం ఎక్కువగా ఉన్న తొలి విడత మార్పునకు శ్రీకారం చుట్టిన చుట్టిన జగన్ అనేక వ్యూహాత్మక నిర్ణయాలు తీసుకుంటున్న విషయం తెలిసిందే. టిడిపి ఆవిర్భావం నుంచి ఉమ్మడి గుంటూరు జిల్లా కమ్మ సామాజిక వర్గం చెప్పుచేతల్లో ఎక్కువగా ఉన్న గుంటూరును తమ వైపుకు తిప్పుకునే లక్ష్యంలో భాగంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ఎవ్వరికి అంతు పట్టని విధంగా నిర్ణయాలు తీసుకుంటున్నారు. అదే విధంగా మంత్రి విడదల రజినిని చిలకలూరిపేట నుంచి తప్పించారంటే గెలుపే ప్రాతిపధికగా అధినేత నిర్ణయాలు తీసుకుంటున్నారన్న సంకేతాన్ని అందరికి ఇచ్చినట్లుగా తెలుస్తోంది.

**పల్నాడు సామాజిక కూర్పు ఉంటుందా..?**

రానున్న ఎన్నికలను ప్రతిష్టాత్మాకంగా తీసుకుంటున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి సామాజిక కోణంలో అభ్యర్ధులును మార్చుతున్నట్లు తెలుస్తోంది. అయితే పల్నాడు జిల్లాలో ఉంటుందా అన్న నమ్మకం ఉండటం లేదు. కాగా, చిలకలూరిపేట నియోజక వర్గాన్ని కాపులకు కేటాయించిన విషయం విధితమే. అదే విధంగా సత్తెనపల్లి నియోజకవర్గంకు కాపు కాకుండా కమ్మ సామాజిక వర్గంకు కేటాయిస్తే ఎలా ఉంటుందన్న కోణంలో యోచన చేస్తున్నట్లు తెలుస్తోంది. కాగా, చిలకలూరిపేట కాపు సామాజిక వర్గం, సత్తెనపల్లి కమ్మ సామాజిక వర్గం, పెదకూరపాడు సెగ్మెంటులో కమ్మ సామాజిక వర్గంకు ఇచ్చారు.. ఇదిలావుండగా, నర్సరావుపేట, గురజాల, మాచర్ల నియోజకవర్గాలలో సిటింగు లందరు రెడ్డి సామాజిక వర్గంకు చెందిన వారు. వినుకొండ కమ్మ సామాజిక వర్గంకు చెందిన బొల్లా బ్రహ్మానాయిడు సిటింగ్ ఎమ్మెల్యే ఉన్నాడు. సామాజిక సమీకరణం బట్టి చూస్తే బొల్లా బ్రహ్మానా యుడును కదిలించే అవకాశం కనిపించడంలేదు. మారిస్తే నర్సరావుపేట, గురజాల, సత్తెనపల్లి మార్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. అయితే అందుతోన్న సమాచారం ప్రకారం సిటింగులకే ఎక్కువ అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది.

**సీటు ఆశించే నేతలకు తేల్చి చెప్పిన అధిష్టానం:**

మారుతోన్న రాజకీయాలకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకుంటున్న వైసిపి అధినేత ఆచితూచి సీట్ల కేటాయింపు చేస్తున్నారు.ఈనేపథ్యంలో సీటును ఆశించే నేతలకు ఎంపి విజయశాయిరెడ్డి, సజ్జల రామకృష్ణారెడ్డి చేత ముందుగానే వారికి సమాచారం చేరవేస్తున్నారు.మీకు సీటు ఎందుకు ఇవ్వలేక స్పష్టత నిస్తున్నారు.వైసిపి అధిష్టానం తేల్చి చెప్పిన నేపథ్యంలో కొందరు ఈ సారి అవకాశం చూద్దాంలే అని సర్ధుకున్నఆరు. కొందరు టిడిపి వైపు చూస్తున్నట్లుగా సమాచారం అందుతోంది.ఇటీవల కొందరు వైసిపికి చెందన నేతలు ఒక సమావేశం ఏర్పాటు చేసుకున్నట్లు సమాచారం.ఇక నియోజక వర్గాలలో సీటును ఆశించే కొందరు నేతలు సీటు వస్తే బరాబర్ లేక పోలే ఓట్లను చీల్చే విధంగా రూపకల్పనచేయాలని చూస్తున్నట్లు సమాచారం అందులోంది. ఇలాంటి రాజకీయాలు రాయలసీమ ప్రాంతాలలో ఎక్కువగా జరుగుతాయి. అలాంటి కుటిల రాజకీయాలు పల్నాడుకు కూడా సోకిందే మోనన్న భావన రాజకీయ విశ్లేషకులలో వ్యక్తమవుతోంది.

## జగనన్న ప్రభుత్వంలో ఇంటి వద్దకే పెన్షన్ పంపిణీ చేసిన ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి



పిడుగురాళ్ల టౌన్, మేజర్ న్యూస్

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మొట్టమొదటిసారిగా ఒక ఎమ్మెల్యే ఇంటి వద్దకు వెళ్లి పెన్షన్ నగదును అవ్వకు, తాతకు, వితంతు అక్కా, చెల్లెమ్మలకు అందించిన మన ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి వృద్ధాప్య, వితంతు, ఒంటరి మహిళ, చేతి వృత్తిదారులకు ఇస్తున్న రూ. 2,750 పింఛన్‌ను ఈనెల నుంచి రూ. 3వేలకు పెంచింది. ఈ నెల ఎనిమిదో తేదీ వరకు అన్ని మం డల, మున్సిపాలిటీ కేంద్రాల్లో పింఛన్ పెంపు మహోత్సవాలు పండుగ వాతావరణంలో నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి తెలి పారు. పిడుగురాళ్ల పట్టణంలో 12,13,15,16 సచివాలయ పరిధిలో పెన్ష న్ దారులు అందరికీ వైయస్సార్ పెన్షన్ కానుక పథకం ద్వారా పెంపు చేసిన నూతన పెన్షన్ దారులైన ప్రతి అక్కకు, అవ్వ, తాతలకు నగదని నేరు గా వారి వద్దకు వెళ్లి ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి వారికి డబ్బులు ముఖ్య మంత్రి అందజేసిన లేఖను అందించడంతో అవ్వ తాతలు ఎమ్మెల్యేని ఆశీ ర్వదిoచి హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిష నర్ ఏ వెంకటేశ్వరరావు, వైయస్సార్సీపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఈద్గా స్థలాని కి సర్వే పూర్తి



వినుకొండ, మేజర్‌న్యూస్

ఎన్నో దశాబ్దాలుగా మన వినుకొండ ప్రాంతంలో ముస్లింలు నమాజ్ చేసుకుంటున్న ఈద్గా స్థలాన్ని శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు సహకారంతో సర్వే చేయించి ప్రభుత్వ రికార్డుల్లో నమోదు చేయించుకుని వినుకొండ ఎమ్మార్వో ఆధ్వర్యంలో శుక్రవారం శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు సమక్షంలో ఎమ్మార్వో చేతుల మీదుగా వినుకొండ ముస్లింమత పెద్దలకు వినుకొండ పట్టణ ముస్లిం కౌన్సిలర్లు వినుకొండ పట్టణ ముస్లిం నాయకుల సమక్షంలో అందజేయడం జరిగినది. పలువురు ముస్లిం నాయకులు మాట్లాడుతూ దశాబ్దాలుగా పరిష్కారం కానటువంటి ఈద్గా స్థలాన్ని సర్వే చేయించి ప్రభుత్వ రికార్డుల్లోమొత్తం ఈద్గా స్థలం యొక్క విస్తీర్ణం రెండు ఎకరాల 57 సెంట్లు. నమోదు చేయుచున్నందుకు శాసనస భ్యులు బొల్లా మరియు స్థానిక తహసిల్దార్ కు కృతజ్ఞతలు తెలిపి నారు.

## వివాహమహోత్సవంలో వధూవరులను ఆశీర్వదించిన మల్లెల రాజేష్‌నాయుడు



చిలకలూరిపేట, మేజర్‌న్యూస్

పట్టణంలోని ఎస్.ఎం.ఎస్ షాదీఖానాలో శుక్రవారం జరిగిన బహుజంకువారి వివాహ మహోత్సవంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త మల్లెల రాజేష్‌నాయుడు పాల్గొని వధూవరులు ప్రభాకర్ వర్మ, దివ్యలను ఆశీర్వదించారు. వరుని తల్లిదండ్రులు నాదెండ్ల మండలం గణపవరంకు చెందిన బహుజంకు రాజేశ్వరరావు(రిటైర్డ్ ఐ.ఆర్.ఎస్), సరోజినిదేవి, వధువు తల్లిదండ్రులు ప్రసన్నకుమార్, రామలక్ష్మిలకు శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో నాదెండ్ల జడ్పీటీసీ కాట్రగడ్డ మస్తాన్‌రావు, 8వ వార్డు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి తాళ్ల అంజిరెడ్డి, మైనార్టీ కార్పోరేషన్ డైరెక్టర్ దరియావలి, పంగులూరి వెంగళరాయుడు, మైనార్టీ సెల్ పట్టణ అధ్యక్షులు బేరింగ్ మౌలాలి, రామిశెట్టి శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# అసిస్ట్ స్వచ్ఛంద సేవాసంస్థ చేస్తున్న సేవలు ఎనలేనివి

### ఒంటరి నిరుపేద మహిళలకు రూ.5 లక్షల విలువైన నిత్యవసరాలు పంపిణీ

### వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త మల్లెల రాజేష్ నాయుడు

చిలకలూరిపేట, మేజర్ న్యూస్

సమాజ అభివృద్ధికి అసిస్ట్ స్వచ్ఛంద సేవా సంస్థ చేస్తున్న సేవలు నిరుపమానమని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ చిలకలూరిపేట నియోజకవర్గ సమన్వయకర్త మల్లెల రాజేష్ నాయుడు పేర్కొన్నారు. ప్రముఖ స్వచ్ఛంద సేవా సంస్థ అసిస్ట్, సీడ్ సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో సుభాని నగర్ లోని ఒంటరి, నిరుపేద మహిళలైన 250 మందికి 5 లక్షల విలువైన నిత్యావసరాలను పంపిణీ చేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మల్లెల రాజేష్ నాయుడు మాట్లాడుతూ... గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో ఇళ్లు, మరుగుదొడ్ల నిర్మాణం, తాగునీరు సౌకర్యం తదితర అన్ని రకాల సేవలను అందించడంలో అసిస్ట్ పాత్ర ఎంతో ఉందన్నారు. ప్రభుత్వాలు కూడా చేయలేని కొన్ని పనులను అసిస్ట్ స్వచ్ఛంద సంస్థ చేస్తోందని కొనియాడారు. నిరుద్యోగులకు వృత్తి శిక్షణ నిర్వహించి వారిని వృత్తి నైపుణ్యంలో తీర్చిదిద్ది అసిస్ట్ ఉపాధి కల్పించిందని చెప్పారు. అసిస్ట్ సంస్థతో తన తాత మల్లెల బుచ్చయ్య ,నాన్నగారు మల్లెల సత్యనారాయణకి ఎంతో మంచి అనుబంధం ఉందన్నారు. అసిస్ట్ డైరెక్టర్ జాష్టి రంగారావు మాట్లాడుతూ ఒంటరి పేద మహిళలు ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని పేర్కొన్నారు. నిరుపేదలకు చేస్తున్న సాయం మనసుకు సంతృప్తినిస్తోందన్నారు. ఈ కార్యక్రమం లో అసిస్ట్ ఆపరేషనల్ డైరెక్టర్ జాష్టి కృష్ణ హరీష్, విష్ణు ప్రియ , మునిసిపల్ వైస్ చైర్మన్ కొలిశెట్టి శ్రీనివాసరావు, పంగులూరి వెంగళ రాయుడు, కౌన్సిలర్లు బేరింగ్ మౌలాలి, కోటా నాయక్, మాజీ కౌన్సిలర్ కో ఆప్షన్ సభ్యులు పోలిశెట్టి మస్తాన్ రావు , మైనార్టీ కార్పొరేషన్ డైరెక్టర్ దరియావలి, సాపా నాయకులు సైదా వలి, కొచ్చర్ల కిషోర్ , మర్దు, రామిశెట్టి శివప్రసాద్ , బండారు జయ , ఊసా శబరి, సొంటి శ్రీనివాసరావు , బొంతా రమణయ్య , అసిస్ట్ సంస్థ ప్రతినిధులు, వేద హోదాలలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.




## వైకాపా ఓట్ల దొంగల పట్ల టీడీపీ జనసేన ఓటర్లుఅప్రమత్తంగా ఉండాలి

చిలకలూరిపేట మేజర్ న్యూస్

తెలుగుదేశం- జనసేన కార్యకర్తలం తా వైకాపా ఓట్ల దొంగల పట్ల అప్ర మత్తంగా ఉండాలని మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు సూచిం చారు. రాష్ట్రంలో వైకాపాకు ఓటమి ఖాయమైన పరిస్థితుల్లో విపక్షాల ఓట్ల జాబితాల్లో గోల్‌మాల్‌కు జగన్ రెడ్డి ముఠా ఎంతకైనా తెగించే అవకాశం ఉందన్నారు. సొంతపార్టీ నేతలే జగన్ బై బై అని పారిపోతున్న పరిస్థితుల్లో బ్లూ బ్యాచ్ విపక్షాల ఓట్లు తొలగించడం, దొంగఓట్లు చేర్పించ డమే పనిగా పెట్టుకున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నెల 22న ఫొటోలతో కూడిన తుది ఓటరు జాబితాలో విడుదల చేసేం దుకు ఈసీ సన్నాహాలు చేస్తున్న నేపథ్యంలో ప్రతి ఓటును చాలా జాగ్ర త్తగా కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు ప్రత్తిపాటి. ఉన్న ఓట్ల తొలగింపు, కొత్త ఓట్ల



చేర్పులపై ఎలాంటి అనుమానం ఉన్నా తక్షణం ఫిర్యాదులు చేయాలని, పార్టీ నాయ కత్వం దృష్టికి తీసుకుని రావాలని ఆయన సూచించారు. ఈ విషయా లతో పాటు పట్టణంలో తెదేపాను బలోపేతం చేయడానికి చిలకలూ రిపేట 10, 11 వార్డుల తెదేపా నాయకులతో శుక్రవారం ప్రత్తిపాటి సమీక్ష జరిపారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు కలసికట్టుగా కృషి చేయాలని దిశానిర్దేశం చేశారు. ఓటరు జాబితా విషయంలో జాగురకతతో ఉండడంతో పాటు... వైకాపా ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆయన సూచించారు. అదే సమయం లో తెదేపా హయాంలో జరిగిన అభివృద్ధిని ప్రజలకు వివరించాలని కోరారు. తొలి విడత మేనిఫెస్టోలో భాగంగా చంద్రబాబు ప్రకటించిన 6 పథకాల్ని విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు. మినీ మేనిఫెస్టో పథకాలపై ప్రతి ఇంట్లో రిజిస్ట్రేషన్ విధిగా జరగాల న్నారు. ఓటర్ల పరిశీలనపై ఎవరూ నిర్లక్ష్యం చేయొద్దని, జాబితాపైనే ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ప్రతి ఓటు కీలకమని, పొరపాటు జరగకుండా చూసుకో వాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. అనేకమంది వైకాపా నుంచి తెలుగుదేశం పార్టీలోకి రావడం శుభపరిణామం అని ప్రత్తిపాటి తెలిపారు. వైకాపాను శాశ్వతంగా ఇంటికి పంపించే విధంగా వచ్చే ఎన్నికల్లో తెదేపా, జనసేన శ్రేణులు సమష్టిగా రెట్టించిన ఉత్సాహంతో పనిచేయాలన్నారు.

## మంచి జరిగితే మనసారా ఆశీర్వదించండి: ఎమ్మెల్యే నంబూరు

పెదకూరపాడు, మేజర్‌న్యూస్

అన్నివర్గాల అభ్యున్నతి కోసం కృషి చేస్తున్న ప్రభుత్వ పాలనలో మంచి జరిగిందని భావిస్తే మనసారా ఆశీర్వదించాలని పెదకూరపాడు శాసనస భ్యులు నంబూరు శంకరరావు కోరారు. అమరావతి మండలం కర్లపూడి గ్రామంలో రూ. 3 వేలకు పెంచిన వైఎస్ఆర్ పెన్షన్ కానుకను లబ్దిదారులకు అందజేశారు. గ్రామంలో స్వయంగా వీధివీధికి వెళ్లి లబ్దిదారులకు పెన్షన్ అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నంబూరు శంకరరావు మాట్లాడుతూ.. పెన్షన్ల పంపిణీ ప్రతి గ్రామంలో పండుగ




వాతావరణంలో జరుగుతోందన్నారు. అవ్వతాతలు పెన్షన్ పెంపుతో ఎంతో సంతోషంగా ఉన్నారన్నారు. కర్లపూడి గ్రామంలో 2019లో కేవలం 299 మందికి రూ. 3 లక్షల పెన్షన్ ఇచ్చేవారన్నారు. తమ ప్రభుత్వం వచ్చిన తర్వాత అర్హులందరికీ పెన్షన్ అందే ఏర్పాట్లు చేశామన్నారు. ప్రస్తుతం 412 మందికి రూ. 12.36 లక్షలు ఇస్తున్నామన్నారు. గత ప్రభుత్వ హయాంలో కర్లపూడిలో కనీసం రోడ్డు కూడా వేయలేదని విమర్శించారు. తమ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఎస్సీ, బీసీ కాలనీల్లో రోడ్లు, డ్రెయిన్లు నిర్మించామన్నారు. నాలుగున్నరేళ్లలో మంచి జరిగిందని భావిస్తే.. తమకు ఓటు వేసి ఆశీర్వదించాలని కోరారు. ప్రజల ఆశీర్వాదంతో మరోసారి గెలిచి గ్రామాన్ని మరింత అభివృద్ధి చేస్తామని చెప్పారు.

## రాష్ట్రంలో, నియోజకవర్గంలోపాడి పంటలతో పల్లెలు కళకళలాడాలి: మాజీమంత్రి ప్రత్తిపాటి



చిలకలూరిపేట, మేజర్ న్యూస్

ఆంజనేయస్వామి అనుగ్రహంతో అందరికీ శుభాలు కలగాలని, పాడి పంటలతో పల్లెలు కళకళలాడాలని మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు ఆకాంక్షించారు. శుక్రవారం చిలకలూరిపేట మండలం గోపాళంవారిపాలెంలో నూతనంగా నిర్మించిన ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠాపనన మహోత్సవం కనుల పండువగా సాగింది. ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రత్తిపాటి పుల్లారావు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటిని శేషవస్త్రంతో సత్కరించి వేదాశ్వీరచనం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆంజనేయస్వామి అనుగ్రహంతో గ్రామం పచ్చగా ఉండాలని, ప్రతి కుటుంబం చల్లగా ఉండాలని ఆకాంక్షించారు.

## బ్రిటిష్" పాలనను మరిపించిన "జగన్"..!!

### " కన్నా"ఆరోపణ



సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్

రాష్ట్రంలో ప్రస్తుతం జగన్ పరిపాలన బ్రిటిష్ పాలనను మరిపిస్తోందని తెలుగుదేశం పార్టీ సత్తెనపల్లి నియోజకవర్గ ఇన్చార్జి కన్నా లక్ష్మీనారాయణ ఆరోపించారు. శుక్రవారం "కన్నా" క్యాంపు కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజలిచ్చిన ఒక్క అవకాశాన్ని జగన్ పూర్తిగా సద్వినియోగం చేసుకొని, దోపిడీ-అరాచక పాలనకు తెరదీసి... ప్రతిపక్ష పార్టీలను రాజకీయంగా కక్ష సాధిస్తున్నారని విమర్శించారు. దొంగలముఠా గ్రామాల మీద పడి దోచుకున్న చందంగా, జగన్ ప్రభుత్వంలో ఆయన ముఠా రాష్ట్రాన్ని దోచుకుంటుందని ఆయన ఘాటుగా విమర్శించారు. ఈ రాష్ట్రంలో ప్రజా వ్యతిరేకత జగన్ పై 75% ఉంటే స్థానిక శాసనసభ్యుల మీద 25% వరకు ఉందని ఆయన పేర్కొన్నారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో రోడ్లపై తిరిగే పరిస్థితులు లేవని, పట్టుమని పది కిలోమీటర్లు వెళ్లాలన్నా కూడా హెలికాప్టర్ ద్వారా వెళుతున్నాడే తప్ప మరొకటి కాదని ఎద్దేవా చేశారు. మన ఇంటి ముందు ఉన్న చెత్తను తీసుకువెళ్లి, పక్క ఇంటి వాని ముందు వేస్తే అది చెత్త అవుతుంది తప్ప మరొకటి కాదని స్పష్టం చేశారు. ఇక్కడ పనికిరాని ఎమ్మెల్యేలు.. వేరేచోటకు మారిస్తే అక్కడ పనికి వస్తారా..!? అని ఆయన ప్రశ్నించారు. చెల్లని రూపాయి... ఎక్కడా చెల్లదని స్పష్టం చేశారు. సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు నాగోతు సౌరయ్య, జిల్లా అధికారప్రతినిధి పూజల వెంకట కోటయ్య, నాయకులు దరువూరి నాగేశ్వరరావు,బత్తుల ఆదినారాయణ పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికుల అర్థనగ్న ప్రదర్శన



వినుకొండ మేజర్‌న్యూస్:

రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలం చెందిందని ,సిపిఐ పల్నాడు జిల్లా కార్యదర్శి మారుతి వరప్రసాద్ ఏఐటీయూసీ వినుకొండ నియోజకవర్గ కార్యదర్శి బూదాల శ్రీనివాసరావులు అన్నారు. మున్సిపల్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరిస్తానని కాంట్రాక్టు కార్మికులను పర్మినెంట్ చేస్తానని కనీస వేతనం అమలు చేస్తానని సమాన పనికి సమాన వేతనం ఇస్తానని అనేక కల్లబొల్లి మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి మున్సిపల్ కార్మికుల సమస్యలు అనేకమార్లు ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చినను మంత్రులు అధికారులు అనేక వాయిదాలు వేసి చివరకు ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలను కూడా నెరవేర్చటం మా వల్ల కాదని కార్మికులను సమ్మెలోకి నెట్టి వేయడం జరిగిందన్నారు. సమ్మె దీక్షా శిబిరాన్ని జనసేన జిల్లా నాయకులు నిశంకర శ్రీనివాసరావు శిబిరాన్ని సందర్శించి మాట్లాడుతూ మున్సిపల్ కార్మికుల న్యాయమైన సమస్యలైన సమాన పనికి సమానవేతనం,కాంట్రాక్టు కార్మికుల పర్మినెంట్ చేయుట, కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.శుక్రవారం దీక్షా శిబిరంలో ఉన్న మున్సిపల్ కార్మికులు మున్సిపల్ ఆఫీస్ ముందు అర్ధ నగ్న ప్రదర్శన చేసి రాష్ట్ర ప్రభుత్వానికి నిరసన తెలియజేశారు. మద్దతు తెలియజేసిన వారిలో జనసేన నాసరయ్య, పోలరాజు, ఉషారాణి, శ్రీనివాసు, మున్సిపల్ కార్మికులకు మద్దతు తెలియజేశారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ కార్మిక నాయకులు సంపెంగుల అబ్రహం రాజు, పచ్చి గొర్ల యేసు, కంచర్ల కోటేశ్వరావు, సాయి, రాచపూడి ఏసుపదం తదితరులు పాల్గొని సమ్మెకు మద్దతు తెలియజేశారు.

# గ్రామాల్లో కలెక్టర్ పర్యటన



పల్నాడు జిల్లా, మేజర్‌న్యూస్

జిల్లాకలెక్టర్ శివశంకర్ లోతేటి చేపట్టిన "గ్రామోదయం" ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఉదయం జిల్లా కలెక్టర్ శివ శంకర్ లోతేటి శావల్యాపురం మండలంలోని, కనమర్లపూడి గ్రామంలో పర్యటించారు. జిలాకలెక్టర్ పల్నాడు జిల్లాలోని శావల్యాపురం మండలం, కనుమర్ల పూడి గ్రామానికి ఉదయం 7:30 గంటలకు చేరుకున్నారు. గ్రామంలోని స్థానిక ఎస్సీ కాలనీలో పర్యటించారు, కాలనీలో పారిశుధ్య పనులతో పాటు సైడ్ డ్రైన్లను పరిశీలించారు. గ్రామస్తులతో ఆయన మాట్లాడారు, ప్రజలు ఆయన దృష్టికి ప్రధానంగా ఉన్న సమస్యలను తీసుకువచ్చారు, కోతుల బెడద ప్రధానంగా ఉందని జిల్లా కలెక్టర్ కు విన్నవించారు. సమస్యను విన్న కలెక్టర్ సంబంధిత సమస్యలపై అధికారులతో మాట్లాడారు. అనంతరం బంగారు తల్లి ప్రోగ్రాం పర్యవేక్షించారు, గడపగడపకు మన ప్రభుత్వం పనులను పరిశీలించారు. స్థానిక ప్రభుత్వ పాఠశాలలోని చిన్నారులతో మాట్లాడారు. చిన్నారులు హిమోగ్లోబిన్ శాతం పరీక్షలను అక్కడకక్కడే పరీక్షించారు, రక్తం పెరుగుదలకు తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు, విద్యార్థులు ఏ విధంగా చదువుతున్నారని గమనించారు, వారితో లెక్కలు చేయించారు. ప్రతి మంగళవారం, ప్రతి బుధవారం నగరోధయం, ప్రతి గురువారం ప్రతి శుక్రవారం గ్రామోదయం అనే నూతన కార్యక్రమాలను జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి ప్రారంభించారు. మండల స్పెషల్ ఆఫీసర్, తహశీల్దార్, ఎంపీడీవో మూడు టీములుగా విడిపోయి ప్రతిరోజు ఓ గ్రామంలో పర్యవేక్షణ చేపడతారు, నగర పరిధిలో కమిషనర్, తహశీల్దార్, ఎంపీడీవోలు మూడు టీములుగా విడిపోయి ఎస్సీ కాలనీలు, లేదా మిగతా కాలనీలో, సమస్యలను ఏమైనా ఉంటే పరిష్కరిస్తారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రధానంగా నాడు - నేడు ద్వారా పాఠశాలను సందర్శించడం జరిగిందన్నారు, పిల్లలతో మాట్లాడి వారికున్న పురోగతిని తెలుసుకున్నాం అన్నారు, బంగారు తల్లి కార్యక్రమం ద్వారా ఆడపిల్లల్లో రక్తహీనత శాతాన్ని తగ్గించేందుకు, జారీచేసిన కార్డులను, వారి రక్తం మెరుగుపరుచుకోవడానికి తీసుకోవలసిన జాగ్రత్తలను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో ఈరోజు జగనన్నఆరోగ్య సురక్ష కార్యక్ర మాన్ని నిర్వహిస్తున్నారని, ఇద్దరు డాక్టర్లు పర్యక్షణలో డాక్టర్ల బృందం పర్యటించి గ్రామస్తులు కొన్న అనారోగ్య సమస్యలను తెలుసుకొని, వారికి మందులు అందజేయ నున్నట్లు ఆయన తెలిపారు. గ్రామ సమస్యలను తీర్చేందుకు గ్రామోదయం ఉపయోగపడుతుందని, మూడు టీములను ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు, దీంతోపాటు నాడు - నేడు కార్యక్రమంలో బడి రూపురేఖలు మార్చి వేసినట్లు తెలిపారు, పాఠ శాలలో పిల్లలు చదువులో చురుకుదనం కనబరిచినట్లు, ఆరోగ్య విషయంలో చక్కగా ఉన్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా గ్రామంలోనికి ఇద్దరు స్పెషలిస్ట్ డాక్టర్లు, ఏఎన్ఎంలు, నర్సులు, అంగన్వాడి కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, ఆయాలు వచ్చి ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తున్న అన్నారు. అధికారులంతా గ్రామోదయం కార్యక్రమంలో మీ కాలనీలకు వచ్చి, మీ బాగోగులు చూసుకుంటూ, స్థానికంగా మీరు ఎదుర్కొంటున్న సమస్యలను తీరు స్తారని కలెక్టర్ తెలిపారు. ఇలా గ్రామంలో ఉన్న ప్రతి సమస్య పరిష్కరించడం కోసం, అధికారులంతా ఒకేసారి వద్దకు వచ్చి సమస్యలను పరిష్కరిస్తారన్నారు.

## మాట ఇవ్వడమే కాదు... తక్షణమే నెరవేర్చిన గొప్పవ్యక్తి మల్లెల రాజేష్ నాయుడు

### 24 గంటల్లోనే సమస్యకు శాశ్వత పరిష్కారం

### ముస్లిం పెద్దల హర్షం



చిలకలూరిపేట మేజర్‌న్యూస్

మాట ఇవ్వడమే కాదు.. ఇచ్చిన మాట నిలబెట్టుకవడం అంటే మాటలు కాదు. స్టేట్ మైనార్టీ కార్పొరేషన్ డైరెక్టర్ షేక్ పెరవలి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిత్తశుద్ధి ఉంటే ఇచ్చిన మాట నిలబెట్టుకోవడమనేది పెద్ద విషయమేమీ కాదని నిరూపించారు చిలకలూరిపేట నియోజకవర్గ వైఎస్సార్ సీపీ నియోజకవర్గ సమన్వయకర్త మల్లెల రాజేష్‌నాయుడు. సమన్వయకర్తగా బాధ్యతలు చేపట్టిననాటి నుంచి నియోజకవర్గ వ్యాప్తంగా పలువురు నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పలు సమస్యలను రాజేష్‌నాయుడువద్ద ప్రస్తావిస్తున్నారు. వెంటనే ఆయా సమస్యలు పరిష్కరించాలని సంబంధిత అధికారుల దృష్టికి రాజేష్‌నాయుడు తీసుకువెళ్లడంతోపాటు సత్వరమే సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తున్నారు. ఈ క్రమంలోనే సుభాని నగర్ ఖబరస్థాన్‌కు వెళ్లే రహదారి అధ్వానంగా మారింది. మసీదుకు, ఖబరస్థాన్‌కు వెళ్లేందుకు కూడా అనేక ఇబ్బందులు పడుతున్న పరిస్థితి. ఖబరస్థాన్‌కు కనీసం జనాజా కూడా తీసుకెళ్లడం ఎంతో ప్రయాసతో కూడుకుంటోంది. ఈ నేపథ్యంలో మసీదు కమిటీ సభ్యులు శుక్రవారం ఉదయం సమస్యను వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త మల్లెల రాజేష్‌నాయుడు దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన రాజేష్‌నాయుడు వెంటనే మునిసిపల్ అధికారులతో మాట్లాడి యుద్ధప్రాతిపదికన రహదారి కాల్వల నిర్మాణం చేపట్టాలని సూచించారు. సాయంత్రానికే అధికారులు రూ.6.5లక్షల గడపగడపకు మన ప్రభుత్వం నిధులతో ఖబరస్థాన్‌కు ఇరువైపులా కాల్వలు, పక్కా రోడ్డు నిర్మాణం చేసేందుకు శంకుస్థాపన చేశారు. మాట ఇచ్చి వెంటనే నెరవేర్చిన రాజేష్‌నాయుడుకి ముస్లిం స్టేట్ డైరెక్టర్ దర్యావలీతో పాటు మత పెద్దలు కృతజ్ఞతలు తెలిపారు. శంకుస్థాపన కార్యక్రమంలో మునిసిపల్ డీఈ తోట వెంకటరమణ, ఏఈ జ్యోతి, కౌన్సిలర్‌లు యూసుఫ్ అలి, ములకలూరి బాజిమున్నిసా నాగుల్‌మీరా, కరిముల్లా, మీరాబి, బేరింగ్ మౌలాలి, కోఆప్షన్ సభ్యులు పోలిశెట్టి మస్తాన్‌రావు, మసీదు కమిటీ అధ్యక్షులు జహీరుద్దీన్, సెక్రటరీలు బాజాని, సైదా, వైస్ ప్రెసిడెంట్ బాజాని, ట్రెజరర్ బాజిబాబా, సభ్యులు కరిముల్లా, షుకూర్‌సా, ఎస్.ఎం.ఎస్ సుభాని, ములకలూరి బాజివలి, డీలర్ సుభాని, తూబాటి సుభానిమేస్త్రి, జాకీర్‌వలి, నాగూర్, సయ్యద్ ఖాదర్‌బాబా, ఆర్టీసీ కరిముల్లా, ఎల్.ఎం.డి కరిముల్లా, బాషా మేస్త్రి తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికుల న్యాయపరమైన డిమాండ్లను పరిష్కరించాలి



నరసరావుపేట మేజర్‌న్యూస్

పెరిగిన నిత్యవసర వస్తువు ధరలకు అనుగుణంగా కార్మికుల వేతనాలు పెంచాలని నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ డాక్టర్ చదలవాడ అరవింద బాబు అన్నారు. శుక్రవారం నరసరావుపేట మున్సిపల్ కార్యాలయం ముందు పారిశుధ్య కార్మికులు చేస్తున్న సమ్మె శిబిరాన్ని సందర్శించి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పెరిగిన నిత్యవసర వస్తువు ధరలకు అనుగుణంగా కార్మికుల న్యాయపరమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని హెచ్చరించారు.కార్మికుల సమస్యను పరిష్కరించకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి కార్మికుల సమస్యలను కళ్ళుండి చూడలేని గుడ్డి వాళ్ళ లాగా,చెవులుండి వినలేని చెవిటి వాళ్ళు లాగా ప్రవర్తించడం సరికాదన్నారు.కార్మికుల న్యాయ పరమైన ఉద్యమానికి తెలుగుదేశంపార్టీ మద్దతు ప్రక టిస్తుందన్నారు. తెలుగుదేశంపార్టీ కార్మికుల,కర్షకుల,రైతుల ఉద్యమానికి ఎప్పుడు ముందుంటుందని మీరు పెట్టే అక్రమ కేసులకి భయపడేది లేదన్నారు.

అరవిందబాబు కార్మికుల సమస్యలను పరిష్కరించమని చెబుతున్నాడే తప్ప ఇవ్వాలని కోరడం లేదని గోపిరెడ్డికి గుర్తు పెట్టుకొని మాట్లాడాలన్నారు. సీపీఐ రాంబాబు,సిఐటియుసి సీలర్ ఇంట్లో గంజాయి పెట్టి అక్రమ కేసులు పెట్టడానికి కుట్ర జరుగు తుందని ఆరోపించారు. సమస్యలను వెంటనే పరిష్కరిం చకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీ అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టలో ఎమ్మెల్సీ



చిలకలూరిపేట మేజర్‌న్యూస్

చిలకలూరిపేట మండలం గోపాలంవారిపాలెం గ్రామంలో శ్రీ అభయాంజనేయస్వామి 29 అడుగుల విగ్రహం ప్రతిష్టా మహోత్సవంలో పాల్గొని స్వామి వారిని అందరికీ మంచి జరిగేలా ఆశీస్సులు అందించాలని కోరుతూ, స్వామి వారిని సేవించి తీర్థప్రసాదాలు స్వీకరించిన శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్ వారికి తొట్టెంపూడి శ్రీనివాసరావు, మానుకొండ బాలయ్య మరియు గ్రామస్తులు సాదరస్వాగతం పలికారు.

## సత్యవతికి ఘన నివాళి



సత్తెనపల్లి మేజర్ న్యూస్

సత్తెనపల్లి పట్టణ తెలుగు మహిళ మాజీ అధ్యక్షురాలు శ్రీమతి తుమ్మూరి సత్యవతి నిన్న అనారోగ్యం కారణంగా మృతి చెందారు. కార్యకర్తల ద్వారా విషయం తెలుసుకున్న యువ నేత డాక్టర్ కోడెల శివరాం సూచన మేరకు పార్టీకి అంకిత భావంతో పనిచేసిన సత్యవతి గారి మరణం టిడిపి పార్టీకి ఎంతో లోటని, ముఖ్యంగా వారి కుటుంబానికి తీరని లోటని ఆ ప్రభువు వారి కుటుంబానికి ఆత్మ స్థైర్యాన్ని కలిగించాలని కోరుకుంటూ ఆమె పార్థీవ దేహానికి పూల మాలలు వేసి ప్రగాడ సానుభూతి తెలిపిన తెలిపిన టిడిపి నాయకులు పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడు సయ్యద్ పెద కరిముల్లా, పట్టణ టిడిపి మాజీ ప్రధాన కార్యదర్శి షేక్ మస్తాన్ వలి, పట్టణ తెలుగు యువత అధ్యక్షులు గుర్రం వెంకటేశ్వరరావు, వాణిజ్య విభాగం నాయకులు పోతుగంటి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేత



నూజెండ్ల మేజర్ న్యూస్

నూజెండ్ల మండలంలోని కంభంపాడు గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు శుక్రవారం 10వ తరగతి విద్యార్థులకు విద్యా జ్యోతి స్టడీ మెటీరియల్ జడ్పిటిసి జడ్డా సుబ్బులు రామయ్య గారి చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వి.నరసింహరావు, పి ఎం సి చైర్మన్ నీలం సతీష్, సర్పంచ్ నాగేంద్రబాబు, గ్రామ పెద్దలు తిరుమల శెట్టి శ్రీనివాసరావు, ఆదినారాయణ, గోలి వెంకటేశ్వరరావు, ఉపాధ్యాయులు టి. శ్రీనివాసరావు, ఎల్.అంజిరెడ్డి, ఎ. సూర్యప్రకాష్ రావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి పౌరుడి సమగ్ర ఆరోగ్య రక్షణే లక్ష్యం



సత్తెనపల్లి రూరల్, మేజర్‌న్యూస్

ప్రతి పౌరుని సమగ్ర ఆరోగ్య సంరక్షణే లక్ష్యంగా జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలు రెండో విడతలో భాగంగా కొనసాగుతున్నాయి . శుక్రవారం మండల పరిధిలోని మాటల్లో జరిగిన జరిగిన జగనన్న వైద్య శిబిరాన్ని మండల నాయకులు, అధికారులు పాల్గొని ప్రారంభించారు. నాయకులు మాట్లాడుతూ..చాలామందికి తమ శరీరంలో ఏ ఏ రోగాలు ఉన్నాయో తెలియదని, రక్త పరీక్షలు చేస్తేనే కొన్ని రోగాలు బయటపడతాయని బీపీ , షుగర్ లాంటి దీర్ఘకాలిక వ్యాధులు వంశపారంపర్యవ్యాధులు ఈ కోవకు చెందినవన్నారు. ఈ వైద్య శిబిరం ద్వారా ప్రతి ఇంటికి వైద్యాన్ని గడప వద్దకే చేర్చారన్నారు. వైయస్సార్ హెల్త్ క్లినిక్ భవనాల నిర్మాణం, వైద్య సిబ్బంది నియామకం, ఇంటింటికి వైద్యని సేవల కార్యక్రమం ప్రారంభం తో పాటు ఇప్పుడు స్పెషలిస్ట్ వైద్యులనే గడపవద్దకే చేర్చేలా జగనన్న ఆరోగ్య సురక్ష 2 వ దశ కార్యక్రమం అప్రతిహతంగా సాగుతుందన్నారు. ఈ అవకాశాన్ని వృద్ధులు, వికలాంగులు, పేద వర్గాల వారు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో పూర్వ మాజీ మండల పరిషత్ ఉపాధ్యక్షులు ఎంజేఆర్ లింగారెడ్డి, ఎంపీడీవో పుట్టారెడ్డి, తహసిల్దార్ భవాని శంకర్ ,సర్పంచ్ కోటేశ్వరమ్మ, ఎంపీటీసీ జి అంజిబాబు, పిహెచ్ సి వైద్యులు విజయకృష్ణ ప్రవీణ్, ప్రత్యేక వైద్యులు బద్రీనాథ్ ,సౌమ్య ,మధు , నాయకులు కానాల పుల్లారెడ్డి, ఇతర వైద్య సిబ్బంది ఉన్నారు.

**నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం**

మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్ సరఫరా లో అంతరాయం ఉంటుందని వినియోగదారులు గమనించాలని మండల ఇన్చార్జి ఏ ఈ రవికిరణ్ తెలిపారు .సబ్ స్టేషన్ లో నూతన ట్రాన్స్ఫార్మర్ల ఏర్పాటు,పాతవి మరమ్మత్తుల కారణంగా కోతవిస్తున్నామన్నామని వినియోగదారులు, గమనించ సహకరించాలని ఆయన కోరారు.

# అమీనియా మసీదులో ప్రత్యేక ప్రార్థనల్లో మల్లెల రాజేష్ నాయుడు



చిలకలూరిపేట మేజర్ న్యూస్

పట్టణంలోని అడ్డరోడ్డు సెంటర్‌లో ఉన్న అమీనియా మసీదులో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త మల్లెల రాజేష్ నాయుడు శుక్రవారం ప్రత్యేక ప్రార్థనలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మసీదు కమీటీ పెద్దలతో రాజేష్ నాయుడు సమావేశమయ్యారు. సుభానినగర్, సుబ్బయ్యతోట, రాగన్నపాలెం, పురుషోత్తమపట్నం ప్రాంతాలతోపాటు వివిధ ప్రాంతాలకు చెందిన ముస్లింలు ఈ మసీదులో ప్రార్థనలకు వస్తారని.. పలు సమస్యలు ఉన్నాయని వారు రాజేష్‌నా యుడుగారి దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భ ంగా రాజేష్ నాయుడుగారు మాట్లాడుతూ మసీదు, ఖబరస్థాన్ అభివృద్ధికి సంబంధించి తనవంతు సాయం అందిస్తానని హామీ ఇచ్చారు. అదేవిధంగా సుభానినగర్‌లోని ఖబరస్థాన్‌కు వెళ్లే మార్గంలో సీసీ రోడ్డు నిర్మాణానికి సంబంధించి మునిసిపల్ కమిషనర్, ఇంజనీరింగ్ అధికారులతో మాట్లాడి తక్షణమే పనులు మొదలు పెట్టాలని సూచించారు. ఈ సందర్భంగా మసీదు కమిటీ సభ్యులతోపాటు ప్రార్థనలకు వచ్చినవారు హర్షం వ్యక్తం చేశారు. పార్టీలకు అతీతంగా తామంతా రాజేష్‌నాయుడు వెంటే ఉంటామని వారు తెలియజేశారు. కార్యక్ర మంలో ముస్లిం కార్పోరేషన్ డైరెక్టర్ దరియావలి, 24వ వార్డు కౌన్సిలర్ కరిముల్లా, మసీదు కమిటీ అధ్యక్షులు జహీరుద్దీన్, సెక్రటరీలు బాజాని, సైదా, వైస్ ప్రెసిడెంట్ బాజాని, ట్రెజరర్ బాజిబాబా, సభ్యులు కరిముల్లా, షుకూర్‌సా, ఎస్.ఎం.ఎస్ సుభాని, ములకలూరి బాజివలి, డీలర్ సుభాని, తూబాటి సుభానిమేస్త్రి, జాకీర్‌వలి, నాగూర్, సయ్యద్ ఖాదం బాబా, ఆర్టీసీ కరిముల్లా, ఎల్.ఎం.డి కరిముల్లా, బాషా మేస్త్రి పాల్గొన్నారు. రాజేష్ నాయుడు వెంట మునిసిపల్ వైస్‌ఛైర్మన్ కొలిశెట్టి శ్రీనివాసరావు, మైనార్టీ సెల్ అధ్యక్షులు బేరింగ్ మౌలాలి, పంగులూరి వెంగళరాయుడు, సాపా సైదావలి తదితరులు పాల్గొన్నారు. ముందుగా రాజేష్‌నాయుడుకి మసీదుకమిటీ పెద్దలు స్వాగతం పలికి సత్కరించారు.

### మల్లెల రాజేష్ నాయుడు ఆధ్వర్యంలో జగనన్న ఉచిత భోజన క్యాంటీన్ ప్రారంభం



పేదవాడి ఆకలి తీర్చడమే లక్ష్యంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ చిలకలూరిపేట నియోజకవర్గ సమన్వయకర్త మల్లెల రాజేష్ నాయుడు ఆధ్వర్యంలో పట్టణంలోని కేబీ రోడ్డులో సుభాని నగర్ వద్ద జగనన్న ఉచిత భోజన క్యాంటీన్ ఏర్పాటు చేశారు. ఈ క్యాంటీన్ ను గురువారం మల్లెల రాజేష్ నాయుడు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. పార్టీ నాయకులు తో కలిసి పేదలకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా రాజేష్ నాయుడు మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వంలో పేద , బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి సాధ్యమవుతోందని... ముఖ్యమంత్రి జగన్ స్ఫూర్తితో పేదల అభివృద్ధికి తన వంతుగా కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఆకలితో ఏ ఒక్కరూ అలమటించకూడదనే ఉద్దేశంతో ఈ క్యాంటీన్ ఏర్పాటు చేసినట్లు చెప్పారు. క్యాంటీన్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని అన్నార్తులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పఠాన్ తల హాఖాన్, మైనార్టీ సెల్ అధ్యక్షులు బేరింగ్ మౌలా లి , పంగులూరి వెంగళ రాయుడు, పట్టణ మాజీ అధ్యక్షులు ఏవీఎం సుభాని, నాగూర్ వలి, సాపా సైదా వలి, ఆర్కే బాజి , పటాన్ సుభాని యూత్ ప్రెసిడెంట్, అమానుల్లా, నాసర్ వలి,రామిశెట్టి శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల క్షేత్ర సందర్శన




సత్తెనపల్లి రూరల్, మేజర్ న్యూస్

వృత్తివిద్య కోర్సులే భవిష్యత్తుకు ఉపాధి సోపానాలు అని ముప్పాళ్ళ జడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కె. నాగేంద్రమ్మ తెలిపారు.మండలంలోని ముప్పాళ్ళ జడ్పీ ఉన్నత పాఠశాలలో 2023 - 24 విద్యా సంవత్సరానికి సంబంధించి వృత్తి విద్యలో భాగంగా 9, 10 వ తరగతి విద్యార్థులు లెర్నెట్ స్కిల్స్ వారి ఆధ్వర్యంలో ధూళిపాళ్లలోని రాయని స్పెంటెక్స్ మిల్లుకు ఇండస్ట్రియల్ విజిట్ నిర్వహించారు.కార్యక్రమంలో భాగంగా మిల్లులో దారం తయారీ అలాగే సెన్సార్ బేస్డ్ మిషన్స్ సోలార్ ప్యానల్స్ ఉపయోగించి ఎలక్ట్రిసిటీ జనరేషన్ గురించి నిపుణులు విద్యార్థులకు అవగాహన కల్పించారు.అలాగే మిల్లు జనరల్ మేనేజర్ అయిన ఆనంద్ కుమార్ మాట్లాడారు. కార్యక్రమంలో వృత్తి విద్యా టీచర్ జి. దయామణి మరియు ఉపాధ్యాయులు నాగమల్లేశ్వరరావు,శిరీష,రజిని తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణీలకు ఆహార పదార్థాలు పంపిణి: మున్సిపల్ కమీషనర్



మాచర్ల టౌన్, మేజర్ న్యూస్

అంగన్వాడీ సెంటర్ల పరిధిలోని గర్భిణీలకు శుక్రవారం ఆహర పదార్థాలను పంపిణీ చేసినట్లు కమీషనర్ ఇవి రమణబాబు తెలిపారు. సచివాలయ మహిళా కార్యదర్శులచే అంగన్వాడీ సెంటర్లను తెరిపించి గర్భిణీల కు ఆహర పదార్థాలను అందించినట్లు ఆయన తెలిపారు. గత 25 రోజులుగా గర్భిణీలకు ఆయా సెంటర్ల నుండి ఆహారాల పంపిణి లేక వారు ఇబ్బందులు పడుతున్ననేపథ్యంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు శుక్రవారం సచివాలయ మహిళా కార్యదర్శులతో గర్భిణీలకు ఆహర పదార్థాలను పంపిణి చేసినట్లు కమీషనర్ రమణబాబు వివరించారు.

## శానిటేషన్ పై ప్రత్యేక డ్రైవ్: కమీషనర్ ఇవి రమణబాబు

మాచర్ల పురపాలక సంఘ పరిధిలోని 98 మంది కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ కార్మికుల సమ్మెలో ఉన్నప్పటికి పట్టణంలో శానిటేషన్ విభాగంపై ప్రత్యేక శ్రద్ధతో పనిచేస్తున్నట్లు కమీషనర్ ఇవి రమణబాబు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్మినెంట్ సిబ్బందికి తోడుగా 35 మంది అదనపు సిబ్బందిని ఏర్పాటు చేసుకోని, సచివాలయాల సిబ్బందికి తగు సూచనలు చేస్తు, ఇళ్ళ నుండి వ్యర్థపదర్దాలు సేకరించటం, డంపింగ్ యార్డుకు తరలించటం చేస్తున్నట్లు తెలిపారు. పట్టణ పరిధిలోని ప్రజలు మున్సిపల్ సిబ్బందికి సహకరించాలని కమిషనర్ రమణబాబు కోరారు.

# ఐసీడీఎస్ కార్యాలయం ఎదుట ఆకులు మేస్తూ నిరసన తెలిపిన అంగన్వాడీలు

పెదకూరపాడు, మేజర్‌న్యూస్

మండల పరిధిలోని 75 తాళ్లూరు ఐసిడిఎస్ కార్యాలయం ఎదుట అంగన్వాడీలు 25వ రోజు వినూత్నంగా ఆకుల మేస్తూ నిరసన తెలియజేశారు. అంగన్వాడి యూనియన్ ఆధ్వర్యంలో మండల పరిధిలోని అంగన్వాడీ కార్యకర్తలు ఆయాలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పెదకూరపాడు నియోజకవర్గ ఏఐటీయూసీ గౌరవ అధ్యక్షులు మునగోటి శ్రీనివాసరావు పాల్గొని మాట్లాడుతూ. రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీల జీతాల పెంపు విషయంలో నిర్లక్ష్య ధోరణి వ్యవహరిస్తుందని వారన్నారు. తమ డిమాండ్స్ నెరవేర్చే వరకు నిరసనలు ఆపే ప్రసక్తే లేదని శ్రీనివాసరావు అన్నారు. పల్నాడు జిల్లా కాంగ్రెస్ పార్టీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గంటా గోపి పాల్గొని మాట్లాడుతూ ఈనాటి రాష్ట్ర ప్రభుత్వం 2017 16 ప్రతిపక్ష నేతగా ఉన్న సమయంలో అంగన్వాడి కార్యకర్తలకు ఆయాలకు కనీసం వేతనం ఇవ్వాలని ఆ రోజున ప్రతిపక్షంగా ఉండి డిమాండ్ చేసిన వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఈరోజున అధికారంలోకి



వచ్చినాక మాట మార్చి మడెం తిప్పి అంగన్వాడి కార్యకర్తలను మర్చిపోయారని ఇప్పటికైనా వారిని చర్చలకు పిలిచి వారి న్యాయమైన కోరికలను ఆమోదించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి యూనియన్ నాయకులు కొల్లి లక్ష్మీనరసింహ సామ్రాజ్యం శ్యామల రేవతి జ్యోతి, ఏసమ్మ రాణి స్రవంతి పార్వతి తదితరులు పాల్గొని మద్దతు తెలిపారు.

**25వ రోజుకు చేరిన అంగనవాడిల సమ్మె**

వినుకొండ మేజర్ న్యూస్: సురేష్ మహల్ రోడ్ లో అంగనవాడి సమ్మె 25వ రోజుకు చేరుకున్న సందర్భంగా ఈరోజు ప్రభుత్వం డెడ్ లైన్ విధించి



అందరూ విధులలో చేరాలి అని అధికారులు తాకీదులు పంపారు అందుకు కార్యకర్తలందరూ మేము సమస్యలు పరిష్కారం అయ్యేవరకు సమ్మె విరమించము అని ఖచ్చితంగా మా సమ్మెను కొనసాగిస్తామని తెలియజేశారు ఈరోజు మద్దతుగా ఏఐటీయూసీ నాయకులు సిఐటియు నాయకులు ఏ మారుతి వరప్రసాద్ సిఐటియు హనుమంత రెడ్డి ఆంజనేయులు శివరామకృష్ణ రైతు సంఘం నాయకులు ఆశీర్వాదం సత్యనారాయణ జిల్లా కోశాధికారి లక్ష్మీ ప్రసన్న శారమ్మ మున్ని ఉమా శంకరి కృష్ణకుమారి నిర్మల శ్రీదేవి జి పద్మ అంగన్వాడి కార్యకర్తలు ఆయాలు పాల్గొన్నారు.




# విద్య, ఉద్యోగ సమాచారం

**తెలంగాణలో పదో తరగతి పరీక్షల షెడ్యూల్**

తెలంగాణ బోర్డు ఆఫ్ సెంకడరీ ఎడ్యుకేషన్ ఎస్ఎస్‌సీ పరీక్షల షెడ్యూల్‌ను విడుదల చేసింది. మార్చి 18 నుంచి ఏప్రిల్ 2 వరకు ఎగ్జామ్స్ జరగనున్నాయి. ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పరీక్షలు నిర్వహిస్తారు. మార్చి 18న ఫస్ట్ లాంగ్వేజ్ (తెలుగు, కాంపోజిట్ కోర్సు) పరీక్ష, మార్చి 19న సెకండ్ లాంగ్వేజ్ పరీక్ష నిర్వహిస్తారు. మార్చి 21న థర్డ్ లాంగ్వేజ్ (ఇంగ్లిష్) పరీక్ష ఉంటుంది. మార్చి 23న మ్యాథమేటిక్స్ (గణితం), మార్చి 26న సైన్స్ పేపర్ 1 (ఫిజిక్స్), మార్చి 28న సైన్స్ పేపర్ 2 (బయోలజీ) నిర్వహిస్తారు. మార్చి 30న సోషల్ పరీక్ష నిర్వహిస్తారు. ఏప్రిల్ 1వ తేదీన ఒకేషనల్ కోర్సువారికి సంస్కృతం, ఆరబిక్ మొదటి పేపర్, 2న రెండవ పేపర్ పరీక్షలు జరుగుతాయి.

**స్టాఫ్ సెలక్షన్ కమిషన్ పరీక్ష షెడ్యూల్ ..**

కేంద్ర ప్రభుత్వంలోని వివిధ శాఖలు, విభాగాల్లో ఉద్యోగ ఖాళీలను భర్తీ చేసే వివిధ పోస్టులకు సంబంధించిన రాత పరీక్ష తేదీలను స్టాఫ్ సెలక్షన్ కమిషన్ ప్రకటించింది. తాజా షెడ్యూల్ ప్రకారం మే నెలలో ఎస్సై (దిల్లీ పోలీస్, సీఆర్‌పీఎఫ్) టైర్-1, జూన్‌లో జూనియర్ ఇంజినీర్ పేపర్-1 రాత పరీక్షలు నిర్వహించనున్నట్లు పేర్కొంది. **వాటి తేదీలు వివరాలు**

- సెలక్షన్ పోస్ట్ ఎగ్జామ్(ఫేజ్-XII) 2024 పేపర్-1(సీబీఈ) పరీక్ష మే 6, 7, 8 తేదీల్లో జరుగుతుంది.
- గ్రేడ్ సి స్టెనో లిమిటెడ్ డిపార్ట్‌మెంటల్ ఎగ్జామ్ 2024 పేపర్-1 (సీబీఈ) మే 9వ తేదీన జరుగుతుంది.
- జేఎస్ఏ/ ఎల్‌డీసీ గ్రేడ్ లిమిటెడ్ డిపార్ట్‌మెంటల్ ఎగ్జామ్ 2024 పేపర్-1 (సీబీఈ) మే 10వ తేదీన జరుగుతుంది.
- ఎస్ఎస్ఏ/ యూల్‌డీసీ గ్రేడ్ లిమిటెడ్ డిపార్ట్‌మెంటల్ ఎగ్జామ్ 2024 పేపర్-1 (సీబీఈ) మే 13వ తేదీన జరుగుతుంది.
- ఎస్సై- దిల్లీ పోలీస్, సీఆర్‌పీఎఫ్ ఎగ్జామ్ 2024 టైర్-1(సీబీఈ) మే 9,10,13 తేదీల్లో జరుగుతుంది.
- జూనియర్ ఇంజినీర్ ఎగ్జామ్ 2024 పేపర్-1 (సీబీఈ) జూన్ 4,5,6 తేదీల్లో జరుగుతుంది.

**స్టాఫ్ నర్సు పోస్టుల మెరిట్ జాబితా విడుదల.**

స్టాఫ్‌నర్స్ పోస్టుల మెరిట్ జాబితాను విడుదల చేశారు. ప్రొవిజినల్ మెరిట్ లిస్ట్ ఆధారంగా 1:1.25 నిష్పత్తిలో అభ్యర్థుల సర్టిఫికెట్ వెరిఫికేషన్ చేస్తారు. డిసెంబర్ 18న విడుదల చేసిన రాత పరీక్ష ఫలితాలపై అభ్యంతరాలను స్వీకరించిన తర్వాత ఈ జాబితాను ప్రకటించారు. మొత్తం 7,094 స్టాఫ్‌నర్స్ పోస్టులకు 40,936 మంది దరఖాస్తు చేశారు. అందులో 38,674 మంది రాత పరీక్ష రాశారు. వారిలో నుంచి 8,892 మందిని సర్టిఫికెట్ వెరిఫికేషన్‌కు పిలిచారు. సర్టిఫికెట్ వెరిఫికేషన్ డిసెంబరు 30వ తేదీ నుంచి జనవరి 6వ తేదీ వరకు ప్రతి రోజూ 3 సెషన్లలో నిర్వహిస్తారు.

సర్టిఫికెట్ వెరిఫికేషన్‌కు హాజరయ్యే అభ్యర్థులు ఒరిజినల్ సర్టిఫికెట్లు, డాక్యుమెంట్లతో పాటు వాటికి సంబంధించి రెండు సెట్ల జిరాక్స్ కాపీలను తీసుకు రావల్సి ఉంటుంది. అలాగే వెబ్‌సైట్



నుంచి డౌన్‌లోడ్ చేసిన దరఖాస్తు ఫారమ్‌ను తమ వెంట తెచ్చుకోవాలి. ఒరిజినల్ సర్టిఫికెట్లు తేకుంటే అభ్యర్థిత్వం రద్దు చేయబడుతుంది. ఆధార్ కార్డ్, పుట్టిన తేదీ రుజువు సర్టిఫికెట్, ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్ వర్తించేవారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన కమ్యూనిటీ సర్టిఫికెట్ తీసుకురావాలి. నాన్ క్రీమీలేయర్ సర్టిఫికెట్ సమర్పించని బీసీలను ఓసీలుగా పరిగణిస్తారు. ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ క్లెయిమ్ చేసే అభ్యర్థులు తాజా ఆదాయ ధ్రువీకరణపత్రం తప్పనిసరిగా తీసుకురావాలి. స్పోర్ట్స్ కేటగిరీ కింద రిజర్వేషన్‌ను క్లెయిమ్ చేసే వారు స్పోర్ట్స్ సర్టిఫికెట్, దివ్యాంగులైతే సదరం సర్టిఫికెట్, అలాగే స్థానికతను తెలిపే సర్టిఫికెట్లు, జీఎన్ఎం/బీఎస్సీ నర్సింగ్ సర్టిఫికెట్, తెలంగాణ నర్సింగ్ కౌన్సిల్ రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్, ఒక పాస్‌పోర్ట్ సైజ్ ఫొటో తమ వెంట తెచ్చుకోవాలి.

**అసిస్టెంట్ సూపర్‌వైజర్ జాబ్స్**

ఏఐ ఇంజినీరింగ్ సర్వీసెస్ లిమిటెడ్(AIESL).. జాబ్ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఏఐఈఎస్ఎల్ ఇంజినీరింగ్ యాక్టివిటీ సెంటర్లలో అసిస్టెంట్ సూపర్‌వైజర్ పోస్టుల భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరుతోంది. ఈ నోటిఫికేషన్ ద్వారా 209 పోస్టులను భర్తీ చేయనుంది. అర్హత, ఆసక్తిగల అభ్యర్థులు ఈ-మెయిల్ ద్వారా అప్లయ్ చేసుకోవాలి. 2024 జనవరి 15 దరఖాస్తులకు చివరితేది.

అసిస్టెంట్ సూపర్‌వైజర్: 209 పోస్టులు

ఏఐఈఎస్ఎల్ ఇంజినీరింగ్ యాక్టివిటీ సెంటర్లు: ఢిల్లీ-87,ముంబై-70, కోల్‌కతా-12, హైదరాబాద్-10, నాగ్‌పుర్-10, తిరువనంతపురం-20 ఖాళీలున్నాయి.

అర్హత: బీఎస్సీ/ బీకాం/ బీఏ, కంప్యూటర్ సర్టిఫికేట్ కోర్సుతో పాటు మరియు డేటా ఎంట్రీ/ కంప్యూటర్ అప్లికేషన్లలో ఏడాది పని అనుభవం. లేదా బీసీఏ/ బీఎస్సీ (సీఎస్) / ఐటీ/ కంప్యూటర్ సైన్స్ ఉత్తీర్ణతతో పాటు డేటా ఎంట్రీ/ కంప్యూటర్ అప్లికేషన్స్‌లో ఏడాది పని అనుభవం ఉండాలి.

వయోపరిమితి: 1 జనవరి 2024 నాటికి 35 ఏళ్లు మించకూడదు.

ఎంపిక విధానం: రాత పరీక్ష/ స్కిల్డ్ టెస్ట్, మెడికల్ టెస్ట్ తదితరాల ఆధారంగా ఎంపిక చేస్తారు.

దరఖాస్తులుపంపాల్సిన ఈమెయిల్: careers@aiesl.in

దరఖాస్తు స్వీకరణకు చివరి తేదీ: జనవరి 15, 2024

పూర్తి వివరాలకు వెబ్‌సైట్: https://www.aiesl.in/

**ఇన్‌కం టాక్స్ డిపార్ట్‌మెంట్‌లో 291 ఉద్యోగాలు..**

ముంబైలోని ఆదాయపు పన్ను శాఖ 291 స్పోర్ట్స్ కోటా పోస్టులను భర్తీ చేయనుంది. అర్హత, ఆసక్తిగల అభ్యర్థులు ఆన్‌లైన్ విధానంలో అప్లయ్ చేసుకోవాలి. 2024 జనవరి 19 దరఖాస్తులకు చివరితేది.

**ఇంటెలిజెన్స్ బ్యూరోలో 226 ఉద్యోగాలు..**

న్యూఢిల్లీలోని భారత ప్రభుత్వం, మినిస్ట్రీ ఆఫ్ హోమ్ అఫైర్స్‌కు చెందిన ఇంటెలిజెన్స్ బ్యూరో దేశ వ్యాప్తంగా ఐబీ పరిధిలోని సబ్సిడియరీ ఇంటెలిజెన్స్ బ్యూరో ల్లో డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ ప్రాతిపదికన 226 అసిస్టెంట్ సెంట్రల్ ఇంటెలిజెన్స్ ఆఫీసర్ పోస్టుల భర్తీ చేయనుంది. అర్హత గల అభ్యర్థులు జనవరి 12వ తేదీలోగా ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.

**ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్‌లో 1,603 జాబ్స్**

భారత ప్రభుత్వ రంగ సంస్థ ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ టెక్నికల్, నాన్-టెక్నికల్ విభాగాల్లో ఖాళీగా ఉన్న మొత్తం 1603 అప్రెంటిస్ పోస్టులను ఈ నోటిఫికేషన్ ద్వారా భర్తీ చేయనుంది.

వయోపరిమితి : 2023 నవంబర్ 30 నాటికి అభ్యర్థులు 18 నుంచి 24 ఏళ్ల మధ్య ఉండాలి. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ అభ్యర్థులతో పాటు దివ్యాంగులకు సడలింపు ఉంటుంది.

విద్యార్హతలు : బీఏ, బీకామ్, బీఎస్సీ, బీబీఏ డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి. సంబంధిత విభాగంలో సాంకేతిక నైపుణ్యం, క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్, జనరల్ యాప్టిట్యూడ్ సహా రీజనింగ్ ప్రశ్నలు పరిష్కరించే సామర్థ్యం, బేసిక్ ఇంగ్లిష్ తెలిసి ఉండాలి. ఆన్లైన్ టెస్టులో కనీసం 40 శాతం మార్కులు సాధించాలి. ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులు 35 శాతం మార్కులు స్కోర్ చేస్తే సరిపోతుంది.

ఎంపిక ప్రక్రియ : డాక్యుమెంట్ వెరిఫికేషన్, మెడికల్ ఫిట్‌నెస్ సర్టిఫికెట్, ఆన్లైన్ టెస్టులో మార్కుల ఆధారంగా దరఖాస్తుల స్వీకరణ ప్రారంభ తేదీ : డిసెంబర్ 16, 2023,దరఖాస్తులకు చివరి తేదీ : జనవరి 5, 2024

మరిన్ని వివరాల కోసం ఐఓసీఎల్ అధికారిక వెబ్సైట్ https://iocl.com చూడవచ్చు.

## దాచేపల్లిలో మున్సిపల్ కార్మికుల బిక్షాటన

దాచేపల్లి, మేజర్‌న్యూస్: 12 రోజులుగా దాచేపల్లి లో మునిసిపల్ కార్మికులు చేస్తున్న సమ్మె శిబిరాన్ని శుక్రవారం సీఐటీయూ జిల్లా నాయకులు తెలగపల్లి శ్రీనివాసరావు, షేక్ శిలార్ మసూద్ సందర్శించి మద్దతు ఇవ్వటం తెలిపారు. అనంతరం దాచేపల్లి పట్టణంలో కార్మికులు బిక్షాటన తో నిరసన తెలిపారు . ఈ కార్యక్రమంలో కార్మికులను ఉద్దేశించి మాట్లాడిన సీఐటీయూ జిల్లా నాయకులు సీలార్ మసూద్ పాదయాత్ర సందర్భంగా జగన్ ఇచ్చిన హామీలను మాత్రమే కార్మికులు అడుగుతున్నారని , మాట తప్పం మడమ తిప్పముఅని అనే జగన్ పాదయాత్ర హామీలను అడుగుతుంటే కార్మికులపై పోలీసులను ఉసిగొల్పి సమ్మె అణచివేయాలని చూస్తున్నారని విమర్శించారు. తెలగపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ కార్మికులను రోడ్డు పాలు చేసి ధ్యాస అంతా ఎన్నికల్లో అభ్యర్థుల మీద పెడుతున్నారని, కార్మిక వర్గం మాట తప్పిన జగన్ ప్రభుత్వాన్ని సాగనంపి బుద్ధి చెప్తారని అన్నారు.

## ఈ నెల 13న రాష్ట్రస్థాయి పాటల పోటీలు

మాచర్ల టౌన్ మేజర్‌న్యూస్: ఈ నెల 13న మాచర్ల పట్టణంలోని మానుకోండ కళ్యాణ మండపంలో లయన్స్ క్లబ్ ఆఫ్ మాచర్ల చెన్నకేశవ ఆధ్వర్యంలో తెలుగురాష్ట్రాల స్థాయి పాటల పోటీలను నిర్వహిస్తున్నట్లు క్లబ్ జిల్లా సాంస్కృతి శాఖ అధ్యక్షులు డాక్టర్ ఎం.కమలాసన్రావు తెలిపారు. ఆసక్తిగల గాయకులందరు 13వ తేదీ ఉదయం 10 గంటలకు మానుకోండ కళ్యాణ మండపానికి రావాలని తెలిపారు. పోటీలలో గెలుపొందినవారికి నగదు బహుమతులు, ప్రోత్సహకాలు అందజేస్తామన్నారు. పోటీలలో పాల్గొనే వారికి వసతి, భోజన ఏర్పాటు ఉంటుందన్నారు. ఎంట్రీ ఫీజు లేదని, వయోభేదం, వయో పరిమితి లేదన్నారు. ఆసక్తిగల గాయకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. వివరాలకు 9441066681 నంబర్ను సంప్రదించాలని కోరారు.

## సీనియర్ జర్నలిస్ట్ కేకే మూర్తి అకాల మరణం

సత్తనపల్లి, మేజర్‌న్యూస్ : సత్తెనపల్లి సీనియర్ జర్నలిస్ట్ కోట కృష్ణమూర్తి (66) శుక్రవారం గుండెపోటుతో మృతి చెందారు. మూర్తి గారు అకాల మరణం చెందటం జర్నలిస్టు మిత్రులకు తీవ్ర విషాదం మిగిల్చింది. శనివారం ఉదయం మూర్తి భౌతిక కాయానికి సత్తెనపల్లిలో అంత్యక్రియలు జరగనున్నాయి. వీరికి భార్య ముగ్గురు ఆడపిల్లలు. కేకే మూర్తి గతంలో ఆంధ్రప్రభ, మహానగర్, కృష్ణ పత్రిక తదితర పత్రికలలో చాలాకాలం పని చేశారు. మూర్తి గారి ఆత్మకు శాంతి కలగాలని వారి కుటుంబ సభ్యులకు ధైర్యాన్ని ప్రసాదించాలని ఏపీయూడబ్ల్యూజే ఉమ్మడి గుంటూరు జిల్లా మాజీ అధ్యక్షులు నిమ్మరాజు చలపతిరావు, మారూరి పుల్లారెడ్డి, ఐజెయు మాజీ సభ్యులు మారూరి లింగారెడ్డి మరియు జర్నలిస్ట్ మిత్రులు ఒక సంతాప ప్రకటనలో తెలిపారు.

## 34సవర్ల బంగారం .. 55వేల నగదు చోరీ





దాచేపల్లి మేజర్‌న్యూస్: దాచేపల్లి మండలం గామాలపాడు గ్రామంలో ఎర్రగడ్డ సైదులు నివాసంలో దొంగతనం జరిగింది ఇంట్లో ముప్పై నాలుగు సవర్లు బంగారం 55 వేల రూపాయల నగదు దొంగతనం జరిగినట్టు చెప్పారు గృహానికి క్లూస్ టీమ్ డాగ్ ఇంట్లోనే చాలా సేపు తచ్చాడిన డాగ్ దేవుడు గది లో పెట్టిన 55వేల నగదు మాయం అయినట్టు సైదులు తెలిపారు. దాదాపు 34 సవర్ల బంగారు నక్లెస్ లు మాయం అయ్యాయని అదే బీరువాలో కింద లాకర్ లో ఉన్న మరో నలభై సవర్ల(25 లక్షల )బంగారాన్ని దొంగ గమనించలేదని వారు తెలిపారు. కుటుంబం మొత్తం(5గురు) నిద్రిస్తుండగా తెల్లవారు జామున ఘటన తెల్లవారు జామున సుమారు రెండు నుండి నాలుగు గంటల మధ్యలో ఘటన జరిగినట్లు బీరువా తాళము వేసింది వేసినట్లే ఉంది కానీ నగలు మాయం అయ్యాయని బీరువా బ్రేక్ చేయకుండా నగలు చోరీ చేసిన దొంగ చోరీ నగల విలువ 25లక్షలు వరకు ఉండొచ్చని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని దాచేపల్లి సిఐ సురేంద్రబాబు తెలిపారు

## ఘనంగా లూయిా బ్రెయిలీ జన్మదిన వేడుకలు



నరసరావుపేట మేజర్ న్యూస్

అంధులకు జ్ఞాన కవాటాలను ప్రసాదించి బ్రెయిలీ లిపి ద్వారా వారి పాలిట మహనీయుడు గా లూయిా బ్రెయిలీ నేటి ఆధునిక ఆవిష్కరణ లకు స్ఫూర్తి ప్రదాత అని జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి అన్నారు. శుక్రవారం నరసరావుపేటలో లూథర్న్ అంధుల పాఠశాలలో లూయిా బ్రెయిలీ జన్మ దిన వేడుకల సందర్భంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అంధులకు ఆరాధ్యుడు బ్రెయిలీ తాను అంధుల కోసం ప్రత్యేక లిపి ని రూపుదిద్ది వారిలో ఆత్మ విశ్వాసాన్ని పెంపొందించడం జరిగిందన్నారు. బ్రెయిలీ లూయిస్ బతికుండగా ఈ లిపి గురించి ఎవరూ పట్టించుకోలేదు గానీ, ఆయన మరణించిన రెండేళ్లకే 1854లో లూయిస్ రూపొందించిన ఆల్ఫాబెట్ సిస్టమ్‌ని ఫ్రెంచి ప్రభుత్వం గుర్తించి, అక్కడి అంధ విద్యార్థులకు దానిని అందుబాటులోకి తెచ్చిందన్నారు. నాడు బ్రెయిలీ సృష్టించిన లిపికి 1982లో ఎలక్ట్రానిక్ బ్రెయిలీ డిస్‌ప్లే, తదుపరి ఎలక్ట్రానిక్ నోట్స్, డిజిటల్ ఆడియో బుక్స్, కంప్యూటర్ స్క్రీన్ రీడర్స్, వాయిస్ రికగ్నైజేషన్ సాఫ్ట్‌వేర్, డిజిటల్ లైబ్రరీలు ఎన్నో నూతన ఆవిష్కరణలకు నాంది పలికింది అన్నారు. అంధుల క్యాలెండర్‌లను ఆవిష్కరించారు. విద్యార్థులుకు దుప్పట్లు పంచి కేక్ కట్ చేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా దివ్యాంగుల శాఖ అధికారి సువార్త, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పిడుగురాళ్లలో జీవి మాల్ ప్రారంభోత్సవ సందడి

### మాల్‌ని ప్రారంభించిన సినీనటి అనసూయ



పిడుగురాళ్ల , మేజర్ న్యూస్:

వస్త్ర వ్యాపారంలో దిగ్గజ సంస్థ అయిన జీవీ మాల్ తమ శాఖను పిడుగురాళ్ల పట్టణంలో ప్రారంభించింది. శుక్రవారం ఉదయం మాల్ ప్రారంభోత్సవ కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. షాపింగ్ మాల్ ప్రారంభోత్సవానికి వచ్చిన ప్రజలను మ్యూజిక్ ఆర్కెస్ట్రా అలరించాయి. ముఖ్యఅతిథిగా విచ్చేసిన సినీ తార అనసూయ భరద్వాజ్ చేతుల మీదుగా జీవి మాల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె ప్రారంభోత్సవ రిబ్బన్ కట్ చేసి షాపింగ్ మాల్ లో ఏర్పాటు చేసిన పూజా కార్యక్రమాల్లో ఆమె పాల్గొని జ్యోతి ప్రజ్వలన గావించారు. అనంతరం విలేకరుల సమావేశంలో పాల్గొన్నారు. ఆమె మాట్లాడుతూ రెండు తెలుగు రాష్ట్రాలలో వస్త్ర వ్యాపారంలో జీవి మాల్ సంస్థ పేరు ప్రక్యాతలు పేరుపొందిందన్నారు. జీవిమాల్‌లో ప్రజల అవసరాలకు అనువుగా, వారి వారి స్థాయిలకు తగిన విధంగా, వస్త్ర ప్రపంచంలో నూతన పోకడలను తలదన్నేలా జీవి మాల్‌లో వస్త్రాలు లభిస్తాయి అన్నారు. ప్రజలు ఈ సదవకాశాన్ని వినియోగించుకో వాలని కోరారు. అనంతరం విలేకర్లు ఆమె సినీ జీవితానికి సంబందించి అడిగిన పలు ప్రశ్నలకు ఆమె సమాధానం ఇచ్చారు. ఈ సందర్భంగా షాపింగ్ మాల్ నిర్వాహకులు మాట్లాడుతూ పెళ్లి పట్టు చీరలకు, ప్రజలు తమ గృహాలలో నిర్వహించుకునే అన్ని శుభ కార్యాలకు కావాల్సిన వస్త్రాలను అందించే ఏకైక సంస్థ జీవి మాల్ అన్నారు. పిడుగురాళ్ల పట్టణంలో ఏర్పాటు చేసిన జీ వీ మాల్ సేవలను పట్టణంతో పాటు పల్నాడు పరిసర ప్రాంతాలలోని ప్రజలు అందరూ వినియోగించుకోవాలన్నారు. షాపింగ్ మాల్ ప్రారంభోత్సవానికి పట్టణానికి చెందిన పలువురు ప్రముఖులు హాజరయ్యారు. వారిని షాప్ యాజమాన్యం దుస్సాలు వాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో షోరూమ్ అధినేతలు చైతన్య, రమేష్, గాయత్రి, రంగనాథ్ గుప్తా, కార్తిక్ పాల్గొన్నారు.

# సంక్రాంతి వచ్చింది.. సొంత ఊరికెళదాం ..

## తెలంగాణ నుంచి ఏపీకి తరలుతున్న వాహనాలు




నరసరావుపేట మేజర్‌న్యూస్

భారతీయ సంప్రదాయానికి ప్రతీకగా సంక్రాంతి పండుగ జరుపుకుంటారు. తెలుగు రాష్ట్రాల్లో పెద్ద పండుగ అంటే సంక్రాంతి పండుగే. ఈ పండుగకి సొంతూళ్లు వెళ్లే వారితో టోల్?గేట్ల వద్ద వాహనాలు బారులుతీరుతాయి. ఇప్పటికే రెండు తెలుగు రాష్ట్రాల్లో విద్యాసంస్థలకు సెలవులు ప్రకటించారు. తెలంగాణ లో ఈ నెల 12 నుంచి 17 వరకు, ఏపీలో ఈ నెల 9 నుంచి 18వరకు ప్రభుత్వ, ప్రైవేటు విద్యా సంస్థలకు సెలవు ప్రకటించారు. గత రెండు రోజులుగా హైదరాబాద్ నుంచి విజయవాడకు సుమారు లక్షల్లో వాహనాలు వెళ్లాయంటేనే సంక్రాంతి విశిష్టతను అర్థం చేసుకోవచ్చు. సొంతూళ్లకు వెళ్లిన వారిలో 90 శాతం మంది సొంత వాహనాలతో వెళ్లినట్లు పోలీసులు తెలిపారు. గత రెండు రోజుల్లో హైదరాబాద్ నుంచి విజయవాడకు లక్షల వాహనాలు వెళ్లినట్లు టోల్ ప్లాజా గణాంకాలు చెప్తున్నాయి. పండగ నాటికి గణాంకాలు మరింతగా పెరిగే అవకాశం ఉంది . పండుగ కోసం వెళ్తున్న వాళ్లలో 90 శాతం మంది వ్యక్తిగత వాహనాల ద్వారానే వెళ్లినట్లు పోలీసులు వివరించారు. ఆర్టీసీ ప్రత్యేక బృందాల సాయంతో ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అందరినీ గమ్యస్థానాలకు సురక్షితంగా చేర్చేలా చర్యలు తీసుకుంటున్నారు. టోల్‌గేట్ల వద్ద వాహనాలను క్రమ పద్ధతిలో పంపించేందుకు జీఎంఆర్ సిబ్బంది సాయం తీసుకున్నట్లు ట్రాఫిక్ డీసీపీ తెలిపారు. ఊర్లకు వెళ్లే ప్రయాణికులు ప్రజారవాణాకు తొలి ప్రాధాన్యమివ్వాలని.. గూడ్స్ వాహనాల్లో ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రయాణించొద్దని పోలీసులు సూచించారు. డ్రైవర్లు సైతం వాహనం యొక్క కండీషన్‌ను పరిశీలించుకున్న తర్వాతే రహదారిపైకి రావాలని పోలీసులు తెలిపారు. ప్రయాణికులు బస్టాండ్ల వద్దే బస్సులను, వాహనాలు ఎక్కాలని.. రహదారులపైకి పరుగెత్తుకొచ్చి వాహనాలను ఎక్కడం వల్ల ప్రమాదాలబారిన పడే అవకాశం ఉందని పోలీసులు తెలిపారు. ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించే వాళ్లపైనా చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని ట్రాఫిక్ పోలీసులు హెచ్చరించారు. మరోవైపు సంక్రాంతి దృష్ట్యా హైదరాబాద్ నుంచి చాలా మంది సొంతూళ్లు వెళ్లిపోవడంతో పోలీసులు పలు కాలనీలో గస్తీ నిర్వహించారు. ముఖ్యంగా ఒంటరి ఇళ్లు, తాళాలు వేసిన ఇళ్లపై ప్రత్యేక నిఘా పెట్టారు. ఎక్కడ దొంగతనాలు జరగకుండా చర్యలు తీసుకుంటున్నారు.

# ఆడబిడ్డలకు సామాజిక సమాన హోదానిద్దాం

**రాష్ట్ర మంత్రి అంబటి రాంబాబు**
**ఆడపిల్ల జననం.. కుటుంబానికి వరం**
**కలెక్టర్ లోతేటి శివశంకర్**

**“బంగారు తల్లి” కార్యక్రమాన్ని ప్రారంభించిన మంత్రి, కలెక్టర్.**





సత్తెనపల్లి రూరల్, మేజర్‌న్యూస్:

ప్రస్తుత పరిస్థితుల్లో ఆడపిల్లలే కుటుంబానికి బంగారమని, ప్రభుత్వ వైద్యశాలలో ఆడపిల్లల జనాలను ప్రోత్సహించేలా జిల్లా కలెక్టర్ లోతోటి శివశంకర్ చొరవ తీసుకొని నిర్వహిస్తున్న “బంగారుతల్లి” కార్యక్రమం స్ఫూర్తివంత మని రాష్ట్ర జలవనరుల శాఖామంత్రి అంబటి రాంబాబు అన్నారు. శుక్రవారం ఏరియా వైద్యశాలలో “బంగారు తల్లి’ రెండో దశ కార్యక్రమాన్ని కలెక్టర్ తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి అభివృద్ధి కమిటీ సభ్యులు కొత్తా రామకృష్ణ అధ్యక్షత వహించారు. అంబటి మాట్లాడుతూ గతంతో పోల్చుకుంటే సత్తెనపల్లి ఏరియా వైద్యశాలలో సమూలంగా మార్పులు చేశామన్నారు. సర్కారు వైద్యానికి ఊపిరి పోసామని వివరించారు. అన్ని అధునాతన సౌకర్యాలు , వసతులు కల్పించామని వివరించారు. యువ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేస్తున్న ప్రస్తుత పాలనకు గత ప్రభుత్వ హయాంలో వైద్యశాలల దుస్థితికి బేరీజు వేసుకోవాలని ప్రజలను కోరారు. ఆడపిల్లలను ప్రోత్సహించాల్సిన ఆవశ్యకత అవసరం ఉందని వివరించారు. జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్ మాట్లాడుతూ “బంగారు తల్లి” మొదటి దశ కార్యక్ర మంలో యుక్త వయసుకు వచ్చిన బాలికలందరిలో రక్తహీనత లేకుండా పరిపూర్ణ ఆరోగ్యంగా ఉండే లా జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక కార్యక్రమం నిర్వహించామన్నారు. ఇది సత్ఫలితాలను ఇచ్చిందన్నారు “బంగారు తల్లి” రెండో దశ కార్యక్రమంలో భాగంగా పల్నాడు జిల్లాలోని అన్ని ప్రభుత్వ వైద్యశాలలో జన్మించే ఆడపిల్లల కుటుంబానికి ప్రత్యేక కానుకగా ఈ కార్యక్రమాన్ని రూపొందించామన్నారు. ప్రతి మంగళవారం , శుక్రవారం ఆడపిల్లలకు జన్మనిచ్చిన తల్లిదండ్రులను పిలిపించి బాలికతో సహా ఉన్న ఫోటోలు వారికి జ్ఞాపికగా అందించి , వారిని సత్కరించి , పండుగ వాతావరణంలో వారిని క్షేమంగా ఇంటికి చేర్చాలన్నారు. బాలికల జనాలను, సమాజంలో వారి మనుగడను ప్రోత్సహించడమే ఈ కార్యక్రమ లక్ష్యమన్నారు. బాలికలకు సామాజిక సమాన హోదాను ఇవ్వటమే ముఖ్య ఉద్దేశమని వివరించారులి మంత్రి అంబటి , కలెక్టర్ లోతేటి శివశంకర్లు కలిసి లాంచనంగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. రూ. 7లక్షలతో ప్రభుత్వం వైద్యశాలలో నేత్ర విభాగానికి అందించిన ఎస్కాన్, చిట్ లాంపుల ను వారు ప్రారంభించారు. ఏరియా వైద్యశాలలో నాణ్యమైన సేవలు గాను జాతీయ గుర్తింపు ధ్రువీకరణ పత్రాన్ని, ముస్కాన్ ప్రశంస పత్రాన్ని అతిధుల చేతుల మీదుగా వైద్యశాల నిర్వహకులు అందుకున్నారు. అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో జరుగుతున్న సేవా కార్యక్రమాలు, వైద్యశాల నిర్వహణను ,కార్యక్రమాల ఏర్పాట్లను చిత్తశుద్ధితో నిర్వహిస్తున్న కమిటీ సభ్యులు కొత్త రామకృష్ణను మంత్రి అంబటి, కలెక్టర్ లోతేటి శివశంకర్‌లు ప్రత్యేకంగా అభినందించారు.

ఈకార్యక్రమంలో పల్నాడు జిల్లా ప్రభుత్వ వైద్యశాలల సమన్వయకర్త రంగారావు, డిప్యూటీ డి ఎం హెచ్ ఓ చంద్రశేఖర్, తహసిల్దార్ సురేష్ నాయక్, పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు ఉన్నారు.

## వాటర్ ప్లాంట్‌ను

### ప్రారంభించిన ఎమ్మెల్యే పిఆర్కె



మాచర్ల టౌన్, మేజర్‌న్యూస్:

మాచర్ల పట్టణం 28వ వార్డులో పురపాలక సంఘం ఆధ్వర్యంలో 25లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన సీసీ డ్రైన్, మున్సిపల్ వాటర్‌ప్లాంట్‌ను ప్రభుత్వ విప్, వై.యస్.అర్.సి.పి పల్నాడు జిల్లా అధ్యక్షులు & జిల్లాఅభివృద్ధి మండలి చైర్మన్, మాచర్ల శాసనసభ్యులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రజల దాహార్తిని తీర్చే వాటర్ ప్లాంట్ ను పురపాలక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం సంతోషకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మాచర్ల చిన్న ఏసోబు, మాజీ చైర్మన్ తురక కిషోర్, రాష్ట్ర యువజన కార్యదర్శి బోయ రఘురామిరెడ్డి, వైస్‌చైర్మన్ పోలూరు నరసింహారావు, మున్సిపల్ కమిషనర్ ఇవి రమణబాబు, వార్డు కౌన్సిలర్లు మస్తాన్, మదర్ సాహెబ్, బాలస్వామి రెడ్డి సుందర్రావు, మంద సంతోష్, పార్టీ నాయకులు జలీల్, ట్రాక్టర్ కరీముల్లా, లెనిన్ బాబు, కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.